# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా
# The Bombay Andhra Mahasabha & Gymkhana

అక్టోబర్ - నవంబర్ 2008

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల .. **దర్పణం**











# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

**10-C, Lakhamsi Napoo Road, Dadar (E), Mumbai - 400014. Tel. 24144377 / 24144388, Fax: 24119832.**


## మా మాట

నమస్కారం!

గత నెల లాగే ఈ నెల కూడ అక్టోబర్, నవంబర్ సంచికల్ని కలిపి తీసుకొస్తున్నాము. ఆంధ్ర ప్రదేశ్‌లోనే కాకుండ భారత దేశములోని ప్రముఖ కళాకారులను, మేధావులను, మహానుబావులను మహాసభకు తీసుకు వస్తామని ప్రతిజ్ఞ చేసిన మేము, ఉత్సాహంతో ప్రతి నెల కొత్త కొత్త కార్యక్రమాలను మీ ముందుకు తీసుకొస్తున్నాము. గత 10 నెలల నుండి అవిశ్రాంతిగా ఎన్నో సంగీత, సాహిత్య, విధ్యా, వైద్య మొదలగు కార్యక్రమాలే సాక్షి.

యండమూరి నుండి సుద్దాల అశోక్ తేజ వరకు, మాదవ పెద్ది సురేష్ చంద్ర, శివా రెడ్డి నుండి కళా తపస్వీ కె. విశ్వనాథ్ వరకు ప్రముఖ సినీ గాయని రాధిక నుండి వాణి జయరామ్ మరియు ప్రో. గౌరీశంకర్ ప్రో. అనుమండ్ల భూమయ్య ఇలా ఎందరో మహానుభావులు మన హయాంలో రావడం నిజంగానే అదృష్ఠంగా భావిస్తున్నాము.

తెలుగు భాషకు ప్రాచీన హోదా లభించడం.. ఈ సంవత్సరం ఎంతో సంతోషంగా ఉంది. మరో శుభవార్త, ఆంధ్ర ప్రదేశ్ 53వ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున కళాతపస్వి డా॥ కె. విశ్వనాథ్ గారి శుభహస్తాలతో ఆంధ్ర మహాసభ యొక్క కొత్త వెబ్‌సైట్ ఆవిష్కరించ బడినది ఇక మీరు ప్రపంచంలో ఏ దేశంలోనైనా దర్పణాన్ని వెబ్‌సైట్‌లో చదవవచ్చు అంతేకాదు సభలోని కార్యక్రమాలు, ఫోటోలు, సభ్యుల ఫోన్ నెంబర్లు ఇంకా ఎన్నెన్నో www.thebombayandhramahasabha.com లో తిలకించ వచ్చును.

**మూల సిద్ధారెడ్డి**
అధ్యక్షుడు

**భోగ సహాదేవ్**
ప్రధాన కార్యదర్శి


✷ సారథ్యం : **మూల సిద్ధారెడ్డి** ✷ ప్రధాన సంపాదకులు : **భోగ సహాదేవ్**





**సమన్వయ సంపాదకులు : సంగెవేని రవీంద్ర**

**ఈవెంట్ మేనేజర్స్ : మట్టి జనార్దన్ , కె. భాస్కర్ రెడ్డి , డా॥ విజయ సారథి, బి. ఎస్.రావు (శేషు)**

**సహాసంపాదకులు : నడిమెట్ల యెల్లప్ప, గట్టు నర్సయ్య, దాస చంద్రకాంత్, శ్రీమతి టి. కమల కుమారి**




ఇందులో...


- స్పందనలు..
- కవితలు, కథలు
- వింతలు విశేషాలు
- జరిగిన కార్యక్రమాలు
- బాల దర్పణం
- జరుగబోవు కార్యక్రమాలు
- హాస్యవల్లరి
- ప్రత్యేక వ్యాసాలు


**ఇంకా.. ఎన్నో... ఎన్నెన్నో...**


*Designed and Printed : Spark Offset , 09869786296*

# గతమాసపు దర్పణం పై పాఠకుల స్పందన..



## మనఃస్ఫూర్తిగా సహకరిస్తాం ...

**వ**రుసగా 6 నెలలు క్రమంగా **దర్పణం** మంచి మంచి కథలతో శీర్షికలతో వస్తుండగా, ప్రస్తుతం 2 నెలలకోసారి రావడం చాల భాదకరంగా ఉంది. సమస్యలేమైన ఉంటే మేము దానికి మనఃస్ఫూర్తిగా సహకరిస్తాము. దయచేసి ప్రతి నెల **దర్పణం** రావాలని ప్రార్థిస్తున్నాను. **దర్పణం** కాదు ఇది మహాసభ మాస పత్రిక. మీరు ద్విమాస పత్రికగా మార్చకండి.

**.... జక్కని శ్రీనివాస్**

## మరాఠి నేర్చుకోవాలి

**దర్పణం** చాల ఇన్‌ఫర్మేటివ్‌గా ఉంటుంది. దానికి సమస్యేలేదు కానీ, మరాఠి నేర్చుకుందాంలో మరిన్ని పదాలు, వాక్యాలు బోధిస్తే మేలవుతుంది. "బి రోమన్ ఇన్ రోమ్" అని అన్నారు. అలాగే మన మహారాష్ట్రలో కొంచెం మరాఠి నేర్చుకోవడం ధర్మం, ఆంధ్ర మహాసభలోని కార్యవర్గం చేస్తున్న ప్రయత్నాలు, చాలా అద్భుతంగా ఉన్నాయి. మీ అందరికీ మరోసారి నా అభినందనలు...

**... అరుట్ల మనోహర్**

## మనసార ధన్యవాదాలు...

**క**లలోనైన అనుకోలేదు 'కళాతపస్వీ'ని చూస్తానని, కె. విశ్వనాథ్‌గారిని దర్శనమిప్పించిన మహాసభ కార్యవర్గనికి మనసార ధన్యవాదాలు. మధురమైన సంగీత విభావరి 4 గంటలు ఏలా గడిచిందో తెలియలేదు అటువందటి మహానుభావులను సన్మానించడం మనందరి అదృష్టంగా భావిస్తున్నము.

**... అనుమండ్ల మురళి (హరిహరా)**

## మా హైట్సాఫ్

**ని**జంగా **దర్పణం** ఒక సంస్థ న్యూస్ లెటర్‌గా కాకుండా సంపూర్ణ మాస పత్రిక లేక వార పత్రికగా వుంటుంది. ముంబైలో ఉంటూ ఇంత బిజీ లైఫ్‌లో కూడా ఒక పత్రికను తీయడం ఎంతో కృషితో కూడిన పని మీ కృషికి మహాసభలో జరుగుతున్న కార్యక్రమాలకు మా పైట్సాఫ్. దర్పణం రెగ్యులర్ గా వస్తే ఆంధ్ర మహాసభకు ఎంతో శోభ వుంటుందని ప్రతినెల రావాలని ఆకాంక్షిస్తూ...

**.... గంజి గోవర్ధన్**

## కీప్ ఇట్ అప్ అండ్ గెట్ గోయింగ్...

**ఆం**ధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా కళాప్రపూర్ణ పద్మశ్రీ డా॥ కె. విశ్వనాథ్ గారికి జరిగిన సన్మానము "న భూతో నభవిష్యత్" అన్నట్లు జరిగినది. సంగీత విభావరి అద్భుతం సుమధురంగా, వీనులకు విందు కూర్చినది. "భలేమంచి రోజు పసందైన రోజు" అనడం అతిశయోక్తి కాదు. Keep it up and get going.

**.... వి. శ్యామ్ ప్రసాద్** (ఎల్.జి.537)

# తెలుగు భాషకు ప్రాచీన హోదా లభించిన సందర్భంలో ప్రముఖుల స్పందనలు

రెండువేల సంవత్సరాలకి పైగా పురాతనమయిన, ప్రపంచంలో 16 కోట్ల మంది మాట్లాడే మధుర మయిన మన అజంత భాషను 'ప్రాచీన భాష' అని ప్రకటించడం ఆనందమే ప్రపంచంలో అంత మయిపోతున్న భాషల పేర్లలో చేరుతున్న తెలుగు భాషమీద, ఈ తరం పిల్లలకి, అమ్మ మీద ఉన్నంత ప్రేమని పుట్టించడం వారిని కన్నవారి బాధ్యత అప్పుడే మన ప్రాచీన సంస్కృతి, సాహిత్యం, చరిత్ర ముందు తరాలకి అందుతుంది, మన ప్రాచీన భాషచిరకాలం నిలిచి ఉంటుంది. తెలుగులో మాట్లాడడమే 'ఫాషన్' తెలుగు సాహిత్యం తెలియడమే 'గ్రేట్' అనుకునే రోజు రావాలని....

**– డా॥ గాయత్రీ దేవి,**
కొలాబా, ముంబయి

మన చిన్నారులు తెలుగులో కనీసం పదో తరగతి వరకు చదువుకున్న రోజు మరియు తెలుగులో చదివిన వారికే మన రాష్ట్రంలో ఉద్యోగాలు దొరికిన రోజు మన తెలుగుకు ప్రాచీన హోదా లభించిందని మనం ఆనందించాలి.

దీనికి బదులు ఒక వైపు తెలుగు తల్లి భక్తి పాటలు పాడుతూ రెండవ వైపు ఆంగ్లాన్ని పూజిస్తే, తెలుగు ప్రాచీన హోదా కోసం దొరికే వికాస నిధులను కాజేసి మన సజీవ భాషకు సమాధి కట్టిన చారిత్రక హోదా కూడా మనకు దక్కుతుందేమో?

**– కావలి రాములు,**
కర్జత్, రాయ్‌గడ్

తెలుగుకు ప్రాచీన హోదా నిర్ణయంతో తెలుగు వారి కీర్తి ప్రపంచ వ్యాప్తంగా వెలుగులోకి వస్తుంది భాష మరింత విస్తృతిని పొందెందుకు, నూతనత్వాన్ని సంతరించుకునేందుకు. ఈ పరిణామం ఎంతగానో తోడ్పడుతుంది మాతృభాష నుడికారాన్ని వారసత్వ సంపదగా తరతరాలకు పంచాలి. ఈ హోదాతో తెలుగు వెలుగుల్ని విశ్వవ్యాప్తం చేయాలి.

**– శైలజా సుధాకర్**
భీవండి, థానే

తేనెలొలుకు తెలుగు భాష
అనాదిగా ఆంధ్రనాట
పల్లవించె ప్రజలనోట
ప్రవాసుల గుండెల్లో
నివాసమై నిండుగా
పలుదిక్కుల వలుకుభాష
ప్రపంచాన వెలుగు భాష
భారతీయ భాషలందు
బహుంజనులు పలుకు భాష
అందమైన ఛందస్సుతో
అలరించెడి తెలుగు భాష
అచ్చులతో అంతమయ్యె
అరుదైన ఆంధ్రభాష
ప్రాచీన హోదా బడసింది
ప్రజలగుండెల్లో నిలిచింది
వెల్లివిరిసె ఉల్లాసం
ఉరకలేసె ఉత్సాహం
తరతరాల తెలుగుభాష
చిరకాలం నిలవాలి!

**– బొడ్డు శంకర్,**
భీవండి, థానే

పెరట్లోని పురాతన మల్లెతీగ విశ్వమంతా సాగిసాగి విరబూసిన విరుల సుగంధాలు వెదజల్లినట్లుగా జగమంతా దీపావళి అమర్చినట్లుగా తెలుగు మృదు మధుర సంక్రాంతి ధ్వనుల వీనుల విందు చేసినట్లుగా షడ్రుచులతోపాటు అమ్మచేతి ఉగాది పచ్చడి నోటికి అందినట్లుగా తెలుగు తల్లి మువ్వల సవ్వడి, ఆనందాల నవ్వుల సవ్వడి కలబోసి సంతోషసాగర లహరులుగా నా హృదయం సవ్వడి చేస్తూ ఉరకలు వేస్తోంది.

**– జి. విజయలక్ష్మి, చలం**
పన్వేల్, నవిముంబయి

తెలుగుకు ప్రాచీన హోదా లభించినందుకు గర్వపడుతూ, నా మాతృభాష ఎంతో ప్రాచీనమైనందని తెలిసి ఆనందిస్తూన్నాను. ఇప్పుడు, ఇకముందు తెలుగు సాహిత్యాన్ని కాపాడుకుంటూ, సంస్కృతులను సాంప్రాదాయాలను మరచిపోక రాబోయే తరానికి అలవరచిన నాడే అసలైన హూందా తనం ఉంటుందని భావిస్తున్నాను.

**– నడిమెట్ల యెల్లప్ప**
వర్లి, ముంబయి



**మీకు తెలుసా..?**
1800 సంవత్సరంలో అమెరికాలో
ఆత్మహత్య ప్రయత్నం చేసేవారికి ఉరిశిక్ష విధించేవారట

# వందనాలయ్య... మీకు వందనాలయ్యా..



హేమంత్ కర్‌కరే



విజయ్ సాలస్కర్



అశోక్ కాంప్టే



మేజర్ సందీప్ ఉన్ని క్రిష్ణన్

## మరోసారి అలజడిలో ఆర్థిక రాజధాని, ముంబయి

విద్రోహం మరోసారి పంజా విసిరింది, ఉగ్రవాదం అమాయకుల ఉసురు లోపింది, దేశానికి ఆర్థిక రాజధానిగా పేరు గాంచిన ముంబయి తీవ్రవాదుల కాల్పులతో, పేలుళ్ళతో రక్త సిక్తమయింది. విదేశి డెలిగేట్స్‌లను అడ్డుపెట్టుకోని పోలీసుల వేషంలో ఉగ్రవాదులు మారణ హోమం సృష్టించారు. యావద్భారతాన్నే కాదు అటు ప్రపంచాన్నే కుదుపేసింది. ఇది ఎప్పుడు ఎన్నడు కనీ ఎరుగని దాడి.

దేశంలో ఇంతకు మించిన అతి కిరాతక మరణం లేదు. చరిత్రలో రక్తాక్షరాలతో నిలిచిపోయిన జలియన్ వాలా బాగ్ కన్న వెయ్యి రేట్ల కిరాతకమిది. అప్పుడు అధికార మదంతో తెల్లదొరలు, ఇప్పుడు మతోన్మాదంతో ఉగ్రవాదులు నవంబరు **26, 2008** భారతానికి చరిత్రల్లోనే కాదు, మానవ నాగరికతపై ఓ నెత్తుటి మరక.

**26** నవంబర్, **2008** రాత్రి **9.40** గ॥లకు నుండి సుమారు **60** గంటల పాటు దక్షిణ ముంబయిలో స్టార్ హోటల్ తాజ్, ఓబేరాయ్, నరీమన్ భవన్, ఛత్రపతి శివాజి టర్మినస్ స్టేషన్ పరిసరాలలో ఎ.కె.47లు తూటాలా వర్షం కురిపించాయి... గ్రేనేడ్‌లు గర్జించాయి.. 2 గంటల్లోనే అంతా నెత్తుటి ముద్దలయ్యాయి.

దురదృష్టవశాత్తుగా ముగ్గురు మహారాష్ట్ర పోలిసు అధికారులు హేమంత్ కర్‌కరే(ఐ.పి.ఎస్), అశోక్ కాంప్టే, ఎన్‌కౌంటర్ స్పేశలిస్ట్ విజయ్ సాలస్కర్, మేజర్ సందీప్ ఉన్నిక్రిష్ణన్‌తో సహా ఎంతో మంది జవానులు వీర మరణం పొందారు.

ఈ ఘటన ముంబైకర్‌కి కొత్తేంకాదు. **1993** వరుస బాంబు పేలుల్ల నుండి జరుగుతునే ఉన్నాయి. అంతర్గతంగా ఉన్న మన బలహీనతలే అసాంఘిక శక్తులకు భలమిస్తున్నయని ఆరోపనలు తీవ్రంగా ఉన్నాయి.

ఏది ఏమైన ఒక్కటి మాత్రం నిజం ప్రపంచంలోనే మేటి దేశంలా అవతరిస్తున్న భారత దేశంకు అడుగడుగున అవంతరాలు సృష్టించడమే, అసాంఘిక శక్తుల లక్ష్యం అని తెలుస్తుంది. అంతర్గత కలహాలతో భారత్‌ను అల్లకల్లోలం చేసెందుకు అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న కుట్ర ఇది. మతోన్మాద శుక్తులకు మన ఐక్యతయే సమాధానము కావాలి.

భారత్ ఇప్పటికి ఎప్పటికి లౌకిక రాజ్యం, నవంబర్ **26, 2008** భారత దేశంలో 'బ్లాక్ డే' .

ఈ నెత్తుటి అధ్యయానికి ఇంతటితో ముగింపు పలకాలి. కాలయావన చేస్తే, మరో 'బ్లాక్ డే' కు అవకాశం ఇచ్చినట్లు... మాటల్లో కాదు.... చేతల్లో ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపాలి.

జై హింద్ !

– బొంబాయి ఆంధ్ర మహాసభ & జింకానా

'' कर चले हम फिदा जान - ओ - तन साथियों अब तुम्हारे हवाले वतन साथियों ''

We Salute the Brave Officers who laid down their lives in protecting us and our country

బి.ఎ.ఎం.ఎస్

# డ్యాన్స్ ధమాకా

BAMS

# Dance Dhamaka

## Dance Competitions

*Here is the chance to Prove yourself*

## Solo & Group Dance Competions to Local Talents

**Group A :** Solo Dance (3 Prizes to age group between 10 to 15 years)

**Group B :** Group Dance (3 Prizes to age group between 10 to 15 years)

**Group C :** Solo Dance (3 Prizes to age group between 16 years & above )

**Group D :** Group Dance (3 Prizes to age group between 16 years & above )

Prizes includes Memento, Certificate & Cash Prize

## Day, Date & Time

**Friday, 26/12/2008 (4 pm onwards)---- Elimination Round**
**Saturday, 27/12/2008 (6 pm onwards)---- FINAL Round**

## Venue

**The Auditorium of The Bombay Andhra Mahasabha & Gymkhana**

* Participation reserved for only Telugu People

**For participation please contact office of the mahasabha: 24144377 / 24144388**

**For more details please visit : www.thebombayandhramahasabha.com**

# షంగ్రిల్ల రిసోర్ట్ & వాటర్ పార్క్

## MAGIC OF JOY BEYOND YOUR IMAGINATION
## *SHANGRILA RESORT*



The perfect retreat is only a pleasurable one hour drive from the suburbs of Mumbai. Just 50 km from Dadar, on the Mumbai - Nashik Highway. It is a spectacular place for those who yearn for moments of pure enjoyment with family and friends every now and then.



**The Super Splash of Excitement :**
At Shangrila Resort the craziest, funkiest way to cool off is of course at the Water Park spread over 15 acres of land. With the most modern and exciting water games,

**Trilling Slash :**
The swimming pool invites the young and old for a leisurely dip into its safe, user-friendly depth of 41/2 feet. So while even toddlers can take their first swimming lessons here under the keen







## Picnic to 'Shangrilla Resort & Water Park'

**On 28/12/2008 Sunday At Morning 7.00 A.M.**

**Charges For Adults : Rs. 200/- and for Children : Rs. 100/- only**

**(Includes Transport, Break Fast, Lunch, Water Park and All rides etc.**

మహిళా శాఖ వారి అధ్వర్యంలో

తేది 28/12/2008 ఆదివారం, ఉ॥ 7.00 గం॥లకు : **వన విహార యాత్ర**

**షంగ్రిల్ల రిసోర్ట్ & వాటర్ పార్క్**

పెద్దలకు : రూ॥ 200/- , పిల్లలకు : రూ॥ 100/- మాత్రమే

**Last Date for Registration is 25/12/2008**

# PG INVESTMENT SHOP

*Professional Insurance & Investment Consultant.*

MEMBER CHAIRMAN CLUB



**Gangadhar G. Pillamarapu**
Mobile : 93222 18929 / 9004039150
OFF. TEL. : 24913408.

## *Can Help you with All your Financial Needs*

- **Life Insurance** : Policy Loans, Any Changes in your policies, Online Payments, Maturity service.
- **General Insurance** : Mediclaim, Motor Insurance, Home Insurance, Travel insurance.
- **Income Tax** : Tax Calculation, Apply New PAN Card, Tax Returns, Tax saving Schemes.
- **Mutual funds** : Form any company * Open Ended *Close Ended *ELSS Schemes (Tax ben. U/s 80c).
- **New Passport** : Related any Information & Service Provided.

**Just Phone Call away ✷ feel free to contact any time**

LIC | Vehicle Insurance | MediClaim | Postal Savings

House Insurance | New Passport | Mutual Funds | Tax Returns

Advt.

OFFICE : BDD Building No. 94, Shop No. 20, Ground Floor, Near Jamburi Maidan,
Worli, Mumbai - 400 018. ● E-mail : pginvestus@yahoo.com
**Visit our website : www.pginvestus.com**

సాహితీ దర్పణం

కవిత

## చివరి శ్వాసకు ముందు

అద్దెలోకాన్ని ఖాళీ చేసి వెళ్ళిపోతూ
రాయాలి
చిన్నప్పటి ముళ్ళ కాళ్ళదారిలో
రక్తంతో ముద్రించిన అడుగుజాడల జ్ఞాపకాలని.

బంతిపువ్వులాంటి బాల్యాన్ని
బంతిలా ఆడుకున్న వారి పైశాచికానందాన్ని
గాజుసీసా గొంతులో ఇరుక్కున్న గోళిలాంటి బాధల్ని
లోలోపలే ఉండి ఊపిరాడని భావాల్ని
వేళ్ళ మధ్య తల్వార్లయి చీలిన దారాల్ని
రక్తవర్ణ తివాచీల పాదాల కింద నలిగిన
పసి ఆత్మఘోషని రాయాలి.

ఇంకా రాయాలి
ఆఖరి శ్వాసకు ముందు..
బతికిన బతుకు బతుకే కాదని
ఈ బతుక్కే ఓ లేఖ రాయాలి
ఇంకేమి దాచుకున్నాయో కళ్ళనడిగి
కాసిన కన్నీళ్ళ సిరానొంపి
కాసిన గాయాల ఎదుర్చూపు కాయల గురించి రాయాలి.

అమ్మకూ నాన్నకూ మధ్య పెరిగిన దూరాన్ని
ప్రేమగా అల్లుకున్న దారాల్ని తెంపేసుకున్న భారాన్ని
ఒక సుదీర్ఘ దుస్స్వప్నంలా కరిగిన
యవ్వనతీరాన్ని గురించి రాయాలి.

ముక్కలు ముక్కలుగా
తెగిపడ్డ గుండెని
మళ్ళీ అరిచేతికెత్తుకున్న
ధైర్యాన్ని కూడా
మరువకుండా రాయాలి
రాస్తూ.... రాస్తూ....
రాలిపోవాలి.....

**- జావేద్**

### అణుబంధం

నమ్మకానికే
అమ్మకానికే
ఉనికి హూష్

దేహం మీద
దేశం మీద
మనకి - బుష్

# బాల దర్పణం

## మూడు చీమల కథ (చిట్టి కథ)

నల్ల చీమ, తెల్ల చీమ, ఎర్ర చీమ దోస్తులు. ఒకసారి మూడు కలిసి ముచ్చట్లు మొదలు పెట్టాయి.


"ఎర్ర చీమ, ఎర్రచీమ! నీవు ఎందుకు ఉన్నావు" అని. మిగిలిన రెండు చీమలడిగాయి.

"ఎందుకంటే నేను బ్రెడ్, పొమగ్రనైట్ తాగుతా" అంది ఎర్రచీమ.

ఈ సారి నల్ల చీమ వంతొచ్చింది.

"నల్లచీమా! నల్లచీమా ఎందుకు నల్లగున్నావు?" అడిగాయి మిగిలిన రెండు చీమలు.


"బయట తిరిగటాన ఎండకు చెమటకారి" అంది నల్లచీమ. ఈసారి తెల్లచీమను అడిగితే,



"ఎందుకంటే ఫెయిర్ అండ్ లవ్‌లీ రాసుకుంటా" అంది తెల్లచీమ.

## సంతాపం





ఆంధ్ర మహాసభ జీవిత సభ్యులు, సహృదయుడు, ఆత్మీయుడు శ్రీ జె. ఉదయ శంకర్ గారు కొంత కాలం అనారోగ్యంతో ఉండి 24/3/2008 రోజున గుండెపోటుతో బెంగళూరులో తుది శ్వాస వదిలారు. వారి మృతి తీరని లోటనీ మహాసభ కార్యవర్గం తీర్మానిస్తూ వారి ఆత్మకు భగవంతుడు శాంతికలిగించాలనీ ప్రార్థిస్తూ, వారి కుటుంబానికీ ప్రగాఢ సంతాపాన్ని తెలియా జేస్తున్నారు.



ఘంటసాల,

స్వరహంస, గానగంధర్వ, అభినవ ఘంటసాల బిరుదాంకితులు

# మాస్టర్ టి. శరత్‌చంద్ర గారు

ఇప్పటి వరకు 1500 పైగ కచేరిలు చేసి సుమారు 107 సన్మానాలు,
గోల్డ్ మెడల్, స్వర్ణ కంకణం, గండపెండేరము మొ॥
అఛీవ్‌మెంట్స్ గ్రహించుకొని ఆంధ్ర మహాసభలో మీ ముందు
**పద్మశ్రీ ఘంటసాల** గారి సుమధుర గీతాల సంగీత విభావరి జరుపబోతున్నారు.

**గురువారము, 25 డిసెంబర్, 2008**
**సమయం సా॥ 6.00 గం॥లకు.**



మాస్టర్ టి.శరత్‌చంద్ర



# సామవేదం సాంస్కృతిక సమన్వయ సమిత

204 సంస్కృతి, ప్లాట్ నెం. 21, సెక్టర్ 42, నెరుల్(w), నవిముంబయి.

**బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారు ముంబయిలో వివిధ ప్రాంతాలలో వారి ప్రవచనములు నిర్వహిస్తున్నాము.**

| తేది/ సమయం | విషయము | వేదిక | అద్వర్యము |
|---|---|---|---|
| 1) 4/1/2009, ఆదివారము సా॥6.30 గ॥లకు | భక్తి యోగము | ది బొంబయి ఆర్య వైష్య సంఘం తేలంగ్ రోడ్, మాటుంగా(తూ), ముంబయి | ది బొంబయి ఆర్య వైష్య సంఘం. |
| 2) 5/1/2009, సోమవారము సా॥6.30 గ॥లకు | గుణత్రమ విభగ యోగము | ది బొంబయి ఆర్య వైష్య సంఘం తేలంగ్ రోడ్, మాటుంగా(తూ), ముంబయి | ది బొంబయి ఆర్య వైష్య సంఘం. |
| 3) 6/1/2009, మంగళవారము సా॥6.30 గ॥లకు | శ్రీ సుబ్రహ్మణ్య తత్వము | తెలుగు కళా సమితి, సెక్టర్ 9ఎ. వాషి, నవిముంబయి. | తెలుగు కళా సమితి |
| 4) 7/1/2009, బుధవారము సా॥6.30 గ॥లకు | శ్రీ సుబ్రహ్మణ్య తత్వము | తెలుగు కళా సమితి, సెక్టర్ 9ఎ. వాషి, నవిముంబయి. | తెలుగు కళా సమితి |
| 5) 10/1/2009, శనివారము సా॥6.30 గ॥లకు | శ్రీ రాధా కృష్ణులు | ది బొంబాయి ఆంధ్ర మహాసభ, దాదర్ | ది బొంబాయి ఆంధ్ర మహాసభ |
| 6) 11/1/2009, ఆదివారము ఉ॥10 గ॥లకు | శ్రీ విష్ణు మహిమ | ఐరోలి తెలుగు అసోసియేషన్, కె/ఆఫ్, శ్రీశ్రీ బాలాజి మందిర్, సెక్టర్ 10, ఐరోలి, నవిముంబయి. | ఐరోలి తెలుగు అసోసియేషన్ |
| 7) 11/1/2009, ఆదివారము సా॥6.30 గ॥లకు | బ్రహ్మశ్రీ సామవేదం షన్ముఖశర్మ గారు వ్యాఖ్యానము చేయగ, వారు రచించిన 'శివ పాదం' పాటలను ప్రప్రథముగా ప్రఖ్యాతి కర్ణాటక సంగీత గాయకురాలు శ్రీమతి గిరిజా శేషమాంబ గారు పాడెదరు. | తెలుగు కళా సమితి సెక్టర్ 9ఎ. వాషి, నవిముంబయి. | తెలుగు కళా సమితి |
| 8) 12/1/2009, సోమవారము సా॥6.30 గ॥లకు | ఆదిత్య హృదయము | స్కూల్ నెం. 1, బి.ఎ.ఆర్.సి అణుశక్తి నగర్, ముంబయి | తెలుగు సాహిత్య సమితి |

Advt.

**వివరములకు సంప్రదించ వలసిన వారు**

| బి. నారాయణ రెడ్డి (అధ్యక్షులు) | టి. గంగాధర్ (కార్యదర్శి) | కె. ఎస్. మూర్తి (కోశాధికారి) | శ్రీమతి సరళ రావు | మూల సిద్ధారెడ్డి |
|---|---|---|---|---|
| 93226 45041 | 98922 98928 | 9324289553 | 9820418936 | 9967358260 |

**PADMASHALI GRADUATES & STUDENTS ASSOCIATION (PGSA) Regd.**

- Networking Padmashali's around the world for Community Development -

పద్మశాలి గ్రాడ్యుయేట్స్ & స్టుడెంట్స్ అసోసియేషన్ (పి.జి.ఎస్.ఎ.) రిజి.

पद्मशाली ग्रेज्युयेटस & स्टुडेन्टस असोसियेशन (पी.जी.एस.ए.) रजि.

Societies Regn. No. MAH/Mum./980/2001/G.B.B.S.D. dtd 2-8-2001 Public Trust Regn. No. F-23364 dtd. 6-11-2001
Registered Office : B.D.D. Chawl No. 4A, R. No. 15, S.S. Wagh Marg, Naigaum, Dadar, Mumbai-14.
**Website : www.padmashali.org**

Website : www.padmashali.org



# పెళ్లిపందిరి



## వివాహ పరిచయ వేదిక

## ఆహ్వానము



**వధువు కావలెను**



**వరుడు కావలెను**

అనువైన సంభంధముల ఎంపికలో భాగముగా
PGSA తలపెట్టిన వివాహ పరిచయ వేదికపై
తల్లిదండ్రులు తమ యొక్క అమ్మాయి, అబ్బాయిలతో
విచ్చేసి మీ సంబంధాలను కలుపుకొని మేము ఏర్పరిచిన
వేదికను విజయవంతం చేయగలరని ఆశిస్తున్నాం.

విన్నపము :
- క్రొత్తగా రిజిష్ట్రేషన్ చేయదలచిన వారు రూ. 151/- రుసుం చెల్లించగలరు.
- తల్లిదండ్రులు తమ యొక్క అమ్మాయి/అబ్బాయితో వచ్చిన వారికి మాత్రమే ప్రవేశం కలదు.

**తేది : 14-12-2008 (ఆదివారం)    సమయం : సాయంత్రం 6 నుండి 9 వరకు**

**స్థలము : పద్మశాలి యువక సంఘం,**

ప్లాట్ నం. 41, కేశర్ బాగ్, నాయిగాం, (చిత్ర సినిమా ఎదుట), దాదర్ (ఈ), ముంబయి - 14.

-: వివరములకు సంప్రదించండి :-

దాస చంద్రకాంత్ - 9869158100
పిల్లమారపు గంగాధర్ - 9322218929
చిలివేరి మహేంద్ర - 9321108094
ఆడెపు శ్రీహరి - 9869163898

వివాహ పరిచయ వేదిక అల్బమ్‌కు సంప్రదించు స్థలం : C/o. PG Investment Shop, 94/20 B.D.D. Chawl, Worli, Mumbai - 18.


### NEW BOARD OF TRUSTEE & CEC OF PGSA

**BOARD OF TRUSTEE**

Chairman : Dasa Chandrakant
Vice-Chairman : Gadipalli Krishna, Ganji Govardhan
Members : Ganji Jagan Babu, Machha Subhash

**CENTRAL EXECUTIVE COMMITTEE (CEC)**

President : Sabbani Ramdas
Working President : Margam Mallesh
Vice-President : Pillamarapu Gangadhar, Adepu Shrihari, Ponna Srinivas, Akkela Ramesh
Gen. Secretary : M. Chandrashekhar
Org. Secretary : Ganji Sudarshan
Treasurer : Ganji Venkateshwarlu
Asst. Treasurer : Dornala Balaraju

**CENTRAL EXECUTIVE COMMITTEE (CEC)**

Joint. Secretaries
SBC : Dontha Srinivas, Vemula Satyanarayana
Website : Karnati Venkatesh, Jakkani Srinivas
Matrimonial & Cultural : Parelli Rajmahendra, Chilivery Mahendra
Insurance & Housing : Jilla Purshottam
Committee Member : Kasturi Sudhakar, Karampuri Narahari


Advt.

-: వివాహ బంధం నూరేళ్ల పంట PGSA సంబంధాల పంట :-

సాహితీ దర్పణం

కవిత

## ఊరు రమ్మంది (గేయం)

నా ఊరు నను రమ్మన్నాది !
నా పల్లె నను పిలిచినాది!

ఊరు వాడా విడిచి
ఎన్నాళ్ళు పోతవని
వెన్ను తట్టీ నిలిపినాది,
తాను కంట తడి పెట్టుకున్నాది. ॥నా ఊరి॥

చదువులని కొలువులని
పరదేశమెల్లేటి
పట్టభద్రుల జూపినాది,
వాళ్ళ పాట్లు తెలుసుకోమన్నాది. ॥నా ఊరి॥

పనిపాటు కోసమని
పట్నాలకెళ్ళేటి
పడుచు జంటల చూపినాది,
వాళ్ళ పట్నవాసము చూడన్నాది. ॥నా ఊరి॥

ముంతెడు నీళ్ళచ్చే
దిక్కులేకున్నట్టి
ముసలి వాళ్ళను చూపినాది,
వాళ్ళ గోడు వినుకోమంటున్నాది. ॥నా ఊరి॥

కుబేరులున్నట్టి
కోమట్ల మేడలు
గోడలే మిగిలెనన్నాది,
నాటి వైభోగమెక్కడన్నాది. ॥నా ఊరి॥

**- యు.కె. మేఘ (హిమాగ్ని)**

## అధునిక సామాజిక రాజకీయవిజయం బరాక్ ఒబామా!



U.S. President Elect Barack Obama

శ్వేత సౌధం, నల్లజాతి పౌరుడు... కొంత కాలం క్రితంవరకు ఇది పరస్పర విరుద్ధాంశం (కాంట్రాస్ట్) గా కనిపించేది. ఇప్పుడది నిజమైంది. మానవజాతి మనుగడలో అమెరికా 44వ అధ్యక్షుడిగా బరాక్ ఒబామా ఘనవిజయం సాధించడం గొప్ప పరిణామంగా భావించాలి.

## మరాఠి నేర్చుకుందాం...

"" येथे येऊन जा ""
1) యేథె యేఊన్ జా.
2) ఇచ్చటికి వచ్చి పో.

""खाता खाता हसू नका""
1) ఖాతా ఖాతా హసూ నకా.
2) తింటూ తింటూ నవ్వకండి.

""तू गेला असशील?""
1) తూ గేలా అసశీల్.
2) నీవు వెళ్లియుందువు.

""तू शाळेत नव्हतीस""
1) తూ శాళేత్ నవ్హతీస్.
2) నీవు బడిలో లేకుంటివి.



## వేడికీ చల్లకీ ఒక్కటే !




ఒక షాపు దగ్గర తచ్చాడుతున్న వెంగళప్పని ఆ షాపు యజమాని "ఏం కావాలి మీకు?" అని అడిగాడు. షాపు బయట వేలాడదీసిన ఒక వస్తువుని చూపించి 'ఇదేంటి?' అని అడిగాడు వెంగళప్ప

"దాన్ని థర్మాస్క్ ఫ్లాస్కు అంటారు" అన్నాడు యజమాని.

"అంటే" అడిగాడు వెంగళప్ప

"అందులో వేడి పదార్థాలు వేడిగాను, చల్లని పదార్థాలు చల్లగాను ఉంటాయి" అని చెప్పాడు యజమాని.

వెంగళప్ప భేరమాడకుండా దాన్ని కొనేసి మరుసటి రోజు ఆఫీసుకి తీసుకెళ్లాడు.

వెంగళప్ప చేతిలో కన్పించిన కొత్త వస్తువు ఏదో తెలిసినా "ఏంటది వెంగళప్పా"? అన్నాడు బాస్.

"దీని థర్మాస్క్ ఫ్లాస్క్ అంటారు. ఇందులో వేడివి వేడిగా, చల్లవి చల్లగా ఉంటాయి" అన్నాడు వెంగళప్ప.

"అరే భలేగుందే. ఇంతకూ ఇందులో ఏం తెచ్చావు ఈరోజు?

"రెండు వేడి వేడి కాఫి,. ఒక చల్లని కోక్"

## వంకాయ గ్రేవీ కర్రీ



**కా**వల్సిన పదార్థాలు :

| | | |
|---|---|---|
| నల్ల వంకాయలు | : | 250 గ్రా |
| ఉల్లిపాయలు | : | 4 |
| చింతపండు రసం | : | 1/4 కప్పు |
| ఉప్పు | : | తగినంత |
| కారం | : | తగినంత |
| పసుపు | : | చిటికెడు |
| ధనియాల పొడి | : | 1 స్పూన్ |
| వెల్లుల్లి రెబ్బలు | : | 4 |
| నూనె | : | తగినంత |
| కొత్తిమీర | : | కొంచెం వేయించిన |

**తయారు చేసే విధానం:**

**ము**ందుగా వంకాయలకు నాలుగు గాట్లుపెట్టి నీటిలో ఒకసారి కొంచెం మగ్గించి తీసుకోవాలి. తర్వాత ఒక బాండీలో 6 టేబుల్ స్పూన్ల నూనె వేసి అది బాగా వేడెక్కాక అందులో పోపు దినుసులు వేసి వేయించాలి. అవి వేగాక అందులో సన్నగా తరిగిపెట్టుకున్న ఉల్లిపాయ ముక్కలు వేయాలి.

అవి గోధుమరంగు వచ్చేవరకు వేయించాలి. ఇవి వేగాక ముందుగా నీటిలో మగ్గించి పెట్టుకున్న వంకాయల్ని వేయాలి. నూనెలో బాగా మగ్గిన తర్వాత అందులో కొంచెం చింతపండు రసం వేయాలి. ఈ చింతపండు రసం వంకాయలకు పట్టేందుకు గాను కొంచెం సేపు మూతపెట్టి సన్నసెగ మీద ఉడకించాలి. ఇవి ఉడుకుతుండగా దాన్లో ఉప్పు, కారం, పసుపు దనియాల పొడి, వేరుశనగల పొడి కొంచెం, కచ్చాపచ్చగా దంచిన వెల్లుల్లి రెబ్బలు వేయాలి. ఇవన్నీ బాగా కలిసేలా కలపాలి. 5 నిమిషాలు ఉడికించాలి. దించే ముందు కొత్తిమీర వేసుకోవాలి. ఇది అన్నంలోకి, చపాతీల్లోకి బావుంటుంది.

ఇంతచేసాక .... నోరూరుతుంది కదూ...!

## థ్రెడ్ పన్నీర్

**కా**వల్సిన పదార్థాలు :

| | | |
|---|---|---|
| పనీర్ | : | 200 గ్రా |
| నిమ్మరసం | : | 1 స్పూన్ |
| అల్లం వెల్లుల్లి | : | పావు స్పూన్ |
| గడ్డపెరుగు | : | 3 స్పూన్లు |
| కారం | : | అరస్పూన్ |
| మైదాపిండి | : | అరకప్పు |
| నూనె | : | వేయించేందుకు సరిపడేంత |
| కార్న్‌ఫ్లోర్ | : | 3 స్పూన్లు |
| కోడిగుడ్డు | : | 1 |
| ఉప్పు | : | తగినంత |
| ఆరెంజ్ ఫుడ్ కలర్ | : | చిటికెడు |
| గరం మసాలా | : | చిటికెడు |
| జీలకర్ర | : | చిటికెడు |



**తయారు చేసే విధానం:**

మొదటగా పనీర్‌ను ఒకటిన్నర అంగుళాల పొడవుగల ముక్కలుగా కోయాలి. వీటిని ఒక గిన్నెలో వేసి పెరుగు, కారం, గరం మసాలా, నిమ్మరసం అన్నీ వేసి కలిపి పక్కన వుంచుకోవాలి.

మరొక గిన్నెలో మైదాపిండి కోడిగుడ్డు సొనవేసి కలిపి, కొద్దిగా నీళ్ళు చల్లి జారుడుగా వచ్చేట్లు చూసుకోవాలి. ఇప్పుడు దీన్ని నాన్‌స్టిక్ పాన్‌లో పలుచని దోసెలా వేసి తర్వాత సన్నని పట్టీలా కత్తిరించాలి.

ఉప్పుకారం పట్టించిన పనీర్ ముక్కలకు మైదా పట్టీల్ని చుట్టాలి. ఒక బాణిలో నూనె పోసి కాగాక వేయించి చిల్లీసాస్‌తో వడ్డించాలి.

# తెలుగు నినాదాలు



1. తెలుగు భాష వికాసం – తెలుగు జాతి ప్రకాశం!
2. తల్లిపాలు బిడ్డకు – తల్లి భాష విద్యార్థికి మలుపు !
3. తమిళ 'భారతి' మెచ్చిన భాష – పదహారుకోట్ల ప్రజల యోష !
4. తెలుగులో ఆలోచించండి – తెలుగులో మాట్లాడండి – తెలుగులోనే రాయండి !
5. మాతృభాషల వికాసం – ఉపాధికి సదవకాశం !
6. ప్రాంతీయ భాషల ప్రగతి – తెలుగు జాతికి సుగతి !
7. తెలుగులోనే ప్రభుత్వ పాలన – తల్లి ఒడిలోనే బిడ్డకు లాలన !
8. ప్రజల భాషే పాలనాభాష – పాలకుల భాష తెలుగు భాషే !
9. మాతృభాషను మరవకు – పరభాషను తెగడకు !
10. రతనాల తూగిన తెలుగు – రాజ్యాలుఏలిన తెలుగు !
11. అమ్మచేతిలో గోరుముద్ద తెలుగు – రుచి రాగాల పాలముద్ద తెలుగు !
12. పొరుగు భాషను గౌరవించు – ఇంటి భాషను కౌగిలించు !
13. మనది వృత్తికారుల సమాజం – మన ప్రవృత్తి తెలుగు మాట్లాడడం !
14. మన భాష మనకు మధురం – పరభాష మనకు అదనం !
15. తెలుగు కనపడాలి – తెలుగు వినపడాలి !
16. అమ్మను 'మమ్మీ' చేయొద్దు – నాన్నను 'డమ్మీ' చేయొద్దు !

**తెలుగు భాషా వికాసం - తెలుగు జాతికి ప్రకాశం**




Contact : 9322676343
Resi. : 64169134

**Shree Ganesh Enterprises**

***Real Estate Consultant***

Dealing in : Sale, Purchase, Rental & Personal Loan



Kishan G. Vasala

**ఆఫీస్‌లు, ఫ్లాట్స్, బంగళాలు అద్దెకు గానీ, కొనుగోలుకు గానీ, అమ్మకానికి గానీ, ఇటు వాషి నుండి పన్వేల్ వరకు, అటు డోంబివలి వరకు మమ్మల్ని సంప్రదించండి..!**

Advt.

Shop : PMGP Colony Bldg. No.10, Shop No.6, Mankhurd (W), Mumbai -43.

Resi. : Plot 12/0/5, Baiganwadi, Govandi, Mumbai - 43.

**క**వి అంటే ఎవరు? అన్న ప్రశ్నకు శ్రీశ్రీ సమాధానం.

"పూర్వకాలంలో కట్టేసి వినిపించే వాడు అని. ఇప్పుడు కష్టజీవికి ముందూ వెనకా వుండేవాడు అని

☆☆☆

**ఇ**ప్పుడు తెలుగులో నాపాటి రాసేవాళ్ళు ఎవరూ లేరనే నేననుకుంటున్నాను" అని సొంత డబ్బా కొట్టుకున్న కవితో శ్రీశ్రీ "నేనూ అదే అనుకుంటున్నాను" అన్నాడట

☆☆☆

పాతాళంబు అనే పద్యం చదువుతూ ఓ పౌరాణిక నటుడు చెయ్యి పైకెత్తి చూపాడు. 'పాతాళం' అంటూ పైకి చూస్తడేమిటి ?' అంటూ శ్రీశ్రీ మిత్రుడు హేళన చేసాడు. శ్రీశ్రీ మాత్రం ఆ నటనను సమర్థించారు. "తెలుగు నాటకరంగం అధోగతిలో వుంది కదా! రంగ స్థలం మీదున్న అతను పాతాళలోకంకంటే కిందే ఉన్నాడు కనుక, అతను 'పాతళం' అంటూ పైకి చూపాలి మరి."

☆☆☆

# శ్రీశ్రీ చమత్కారాలు

**వే**ళకాని వేళ ఇంటికి వచ్చిన శ్రీశ్రీతో "ఏం నాయనా, ఏం చెయ్యమంటావ్? టిఫిన్ కావాలంటే, అట్లు చేస్తాను, లేదా, బాగా ఆకలిగా ఉందంటే ఇంత బియ్యం పొయిమీద పడేస్తాను" అని అతని పినతల్లి అంది. "అట్లే కానీ!" అన్నారు శ్రీశ్రీ పొడిగా.

☆☆☆

**ఒ**కసారి శ్రీశ్రీ గోరాశాస్త్రి కలిసి వెడుతున్నారు. తోవలో "ఈక్షణాన ఎవడైనా రెండు వందలు అప్పుయిస్తే బాగుండును" అన్నాడట గోరాశాస్త్రి. వెంటనే శ్రీ 'నాకు అంత అక్కర్లేదు. ఓ వంద చాలు' అన్నారట బెట్టుసరిగా.

☆☆☆

**ఓ** నాటక సమాజం వాళ్ళు శ్రీశ్రీని చాలా బలవంత పెట్టారు. 'మాకో నాటకం రాసిపెట్టండి. కనీసం ఓ నాటికైనా! అంటూ, వారికి శ్రీశ్రీ యిచ్చిన సమాధానం' 'తప్పకుండా రాస్తాను లెండి ఏనాటికైనా! అని.

☆☆☆

## ఆంధ్ర మహాసభలో సింధూతాయి సప్కాల్‌కు ఘన సన్మానం మరియు పరవశింపజేసిన నదియా నృత్యం

**ఆం**ధ్ర మహాసభ సౌజన్యంతో తెలుగు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్విశతాబ్ది వార్షికోత్సవాలు సభికులను అలరించాయి.

శనివారం రాత్రి మహాసభలో మహారాష్ట్ర మదర్ థెరిస్సాగా పేరుగాంచిన సింధూతాయి సప్కాల్, నెల్లూరు జిల్లాకు చెందిన నాట్యమయూరి కుమారి నదియాను టీచర్స్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. జ్యోతి ప్రజ్వలన అనంతరం నృత్యప్రదర్శనతో కుమారి నదియా సభికులుకు స్వాగతం పలికింది.



నృత్యం చేస్తున్న కుమారి నదియా

నాట్య మయూరిగా పేరుపొంది, దేశవ్యాప్తంగా 300 ప్రదర్శనలిచ్చిన నదియా తన నృత్యాలతో సభికులను ఆనంద పారవశ్యంలో ముంచెత్తింది. అద్భుతమైన భంగిమలతో శరీరంలో ఎముకలు లేవన్నంతగా మనోహర నృత్యంతో మైమరపింపచేసింది. 'కృష్ణా మరకత మణిమయ' అనే పాటకు ఆమె చేసిన నృత్యం సభికులను ఉర్రూతలూగించింది. తలపై మూడు బిందెలు, రెండు చేతుల్లో జ్యోతులు, పెట్టుకొని బుట్టపై నిలబడి ప్రదర్శించిన విన్యాసాలు, ఇత్తడి పళ్లెంపై సంగీత సుస్వర ధ్వనులకనుగుణంగా చేసిన నృత్యాలు సభికుల్ని ఆశ్చర్యపరిచాయి. ముఖ్య అతిథి బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటి జనరల్ మేనేజర్ డీవీఎస్‌కే మూర్తి, తెలుగు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోర గణేశం, ఆంధ్ర మహాసభ ప్రతినిధులు కె. భాస్కర్ రెడ్డి, భోగా సహదేవ్ తదితరులు వేదికనలంకరించారు.



సంధూ తాయికి సన్మానం చేస్తున్న టీచర్స్

తెలుగు టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. థామస్‌రెడ్డి ద్వారా అతిథుల పరిచయానంతరం వారిని ఘనంగా సన్మానించారు. సమాజ సేవకురాలు సింధూతాయి సప్కాల్ మాట్లాడుతూ, తెలుగు వారి నుండి ఇంత ఘన సన్మామం ఎప్పుడు లభించలేదని అన్నారు.

## 60 సంవత్సరముల నుండి ప్రసిద్ధి పొందిన ఇల్లెందుల వారి నూతన జ్యేలరి షాప్

E. Nagabhushan : 9892396533







# VIRAAT

## Jewellers

Advt.



మా వద్ద అన్నిరకముల బంగారు నగలు కె.డి.ఎం లో
విశ్వాస పూర్వకంగా తయారు చేసి ఇవ్వబడును.
మా వద్ద రాషికి సంభందించిన జాతిరాల్లు కూడ లభించును.

**Shop No.5, Bhajiwala Chawl No.8, Sayani X - Lane, Prabhadevi, Mumbai - 25. Phone : 2432 1123**

New Science Class rooms inaugurated by Maharashtra Hon'ble Deputy CM Shri Chagan Bhujbal

SINCE : 1985

# S. V. CLASSES

## *(The Scholar's Classes)*

**ADMISSION NOTICE FOR THE YEAR 2009 - 2010**

## XII (H.S.C.) SCIENCE + MHT - CET
&
## XII (H.S.C.) COMMERCE

- **New Audio Visual Classroom**
  (Ground Floor, B.D.D. Chawl No. 110)
- **Additional Test Series**
- **Experienced Faculty From Reputed Institution**
- **Affordable Fees With EMI Facilities**

**Exclusive Concession To Past S.V. Students**

**ENROLL BEFORE 24TH DECEMBER, 2008**

**Regular Lectures Commence From**

**SCIENCE : 25TH DECEMBER, 2008**
**COMMERCE : 16TH APRIL , 2009**

Advt.

Contact

**Shop No.2, Opp. B.D.D. Chawl no. 110, Worli, Mumbai - 18.**

**Tel. : 24962847, 69539827, 32061414.**
**Mobiles : 9869079306, 9987578062,9322850596.**

# జరిగిన కార్యక్రమాల దర్పణం

**తేది 20/09/2008 శనివారం సా॥ 6 గం॥లకు.**

## శ్రీ కొమ్ము సుబ్రహ్మణ్యవరప్రసాద్ గారిచే "దక్షయజ్ఞం" హరికథా కాలక్షేపం



సుబ్రహ్మణ్యవరప్రసాద్ బృందంచే హరికథ కాలక్షేపం



సుబ్రహ్మణ్యవరప్రసాద్ గారిని సన్మానిస్తున్న ముఖ్య అతిథి

కథాగాన విద్వాన్‌మణి, హరికథాగాన సుధాకర, హరికథ రత్న బిరుదాంకితులు శ్రీ కొమ్ము సుబ్రహ్మణ్య వరప్రసాద్ గారు నిర్వహించిన హరికథ కాలక్షేపం సబికుల్ని అలరించింది. (దక్షయజ్ఞంపై నిర్వహించిన హరికథ)


కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కస్టమ్స్ అసిస్టెంట్ కమీషనర్ వి.వి.వి. సత్యనారాయణమూర్తి గారు పాల్గొన్నారు.

అధ్యక్షులు శ్రీమూల సిద్దారెడ్డి గారు మాట్లాడుతూ తెలుగుభాషా సాహితి, సంస్కృతి పరిరక్షణే కర్తవ్యంగా సాగుతున్నామని, అందరి సహకారంతో ముమ్ముందు మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ప్రధానకార్యదర్శి శ్రీ భోగ సహాదేవ్ మాట్లాడుతు ముంబాయిలో పుట్టి పెరిగి తెలుగు కళలకు దూరమైన ఈ తరానికి సుబ్రహ్మణ్యవర ప్రసాద్ హరికథ తెలియని అనుభూతుల్ని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనశాఖ ఉపాధ్యక్షుడు శ్రీమర్రి జనార్ధన్, సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షుడు కె. భాస్కర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి గట్టు నర్సయ్య, నడిమెట్ల యెల్లప్ప, మహిళాశాఖ సభ్యులు, ధర్మకర్తల మండలి చైర్మెన్ బి. హెచ్. రామ్‌మూర్తి, కార్యదర్శి వినాయక రామరావు, వెంకటేశ్వర పూజమందిరం ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

**తేది: 21-9-2008 ఆదివారం, సా॥ 6 గంటలకు విజ్ఞాన పీఠం.**

## డా॥ ప్రశాంత్ ఛాజెడ్ ద్వారా స్లీప్ డిజార్డర్ అంశంపై అవగాహన సదస్సు





డా॥ ప్రశాంత్ ఛాజెడ్ గారిని సన్మానిస్తున్న మహాసభ కార్యవర్గం

ముంబయిలోని ప్రఖ్యాతి గాంచిన నానావటి, బ్రీచ్‌క్యాండి లాంటి హాస్పిటల్స్‌లో అసోసియేట్ ప్రొఫేసర్‌గా విధులు నిర్వహిస్తోన్న డా॥ ప్రశాంత్ ఛాజెడ్ ద్వారా కంప్యూటర్ పవర్‌పాయింట్ సహకారంతో 'స్లీప్ డిజార్డర్' అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం ఆంధ్ర మహాసభ అధ్యక్షులు మూల సిద్ధారెడ్డి మరియు ప్రధానకార్యదర్శి భోగ సహాదేవ్ గారు డా॥ ప్రశాంత్ ఛాజెడ్ గారిని సన్మానించారు.

**మీకు తెలుసా..?** ఆరోగ్యవంతుడైన వ్యక్తి ఏడాదికి సగటున 62,05,000 సార్లు కళ్లార్పుతాడు.

**తేది: 21-9-2008 ఆదివారం, సా॥ 6 గంటలకు విజ్ఞాన పీఠం. /రెండో సదస్సు**

**వేమన పద్యాలు" సమకాలీన సమాజంపై ప్రభావం**



వేమన పై ప్రసంగిస్తున్న ఎస్. మహేశ్వర రావు

ఆంధ్రమహాసభలో ఆదివారం రాత్రి 7.30 గం॥లకు వేమన పద్యాలు సమకాలీన సమాజంపై ప్రభావం అనే అంశంపై వేమన సాహిత్యంపై పరిశోధనలు గావించిన ఎస్. మహేశ్వర రావు గారు ప్రసంగించారు. "మరుగున పడిపోతున్న కళాకారులు, సాహితి వేత్తలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఆంధ్రమహాసభ విశేష కృషి జరుపుతుందని ఎస్. మహేశ్వర్ రావు తెలిపారు. ప్రజాకవిగా గుర్తింపు పొందిన వేమన, వేమన పద్యాల్లోని విశిష్టతను అద్భుతంగా విశదీకరించారు. 1829లో సి.పి. బ్రౌన్ దొర చొరవ వల్ల తాళపత్రాలకు పరిమితమైన వేమన పద్యాలు గ్రంధస్థమయ్యాయని తెలిపారు.

సంఘంలోని దురాచారాలు, అసమానతలను పారదోలుతూ వేమన చెప్పిన సూక్తులు దశదిశలా వ్యాపించాయన్నారు. ఏ భాషకు లేని ప్రత్యేకత తెలుగుకు ఉందని, అదే చందోబద్ధమైన పద్యమని తెలిపారు. వేమన ప్రతి వాక్కు మహోన్నత సూక్తులై ప్రజలను సన్మార్గంలో నడిపించేందుకు ఉపకరించాయన్నారు. సజ్జనుల సాంగత్యంలో అజ్ఞానం తొలగిపోతుంది. ఒక సత్కారానికి కార్యదీక్షతో ముందుకు వెళ్లాలని చెప్పిన పట్టుబట్టరాదు పట్టి విడువరాదు అనే పద్యాన్ని ఉదహరించారు.

మనిషిని క్షణంలో అంధకారంలోకి కోపం తోసివేస్తుందని, శాంతి భావంతో ఉంటే అద్భుత శక్తులు లభిస్తాయని వివరించారు. తల్లిదండ్రుల బాగోగులు పట్టించుకొని పిల్లలను దృష్టిలో ఉంచుకుని రాసిన "తల్లిదండ్రుల యందు దయలేని పుత్రుండు" అనే పద్యంలో పిల్లలను చెదలుతో పోల్చడం వెనుక గల అంతర్యాన్ని చక్కగా వివరించారు. ఎలాంటి వస్తువునైనా చెడగొట్టే చెదల వల్ల ఎంతో నష్టం కలుగుతుందన్నారు. అందువల్ల దయలేని పుత్రులను పశుపక్ష్యాదులతో గాకుండా చెదలుతో పోల్చినట్లు తెలిపారు. సామాజిక, సాంఘిక దురాచారాలు, గురు శిష్యుల బంధాలు, ఆధ్యాత్మిక భావాలను చాటిన పద్యాల రాగాలాపన సభికులను ఆకట్టుకునేట్లు చేసింది.



ఎస్. మహేశ్వర రావు గారిని సన్మానిస్తున్న ముఖ్య అతిథి ఎం. ఎస్ రెడ్డి గారు

వేమనపై ఉన్న అభిమానంతో ముంబాయిలోని పలువురు వక్తలు ప్రసంగించారు. శ్రీమతి సౌజన్యగారు మాట్లాడుతూ "వేమన పద్యంలోని "సజ్జనుడు పలుకు చల్లగాను" అనే భావన వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుందని, వేమన పద్యాలు ముత్యాలు వంటివని ఇవి సమాజానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. ఆంధ్రమహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరెడ్డి ప్రసంగిస్తూ సమాజ శ్రేయస్సును ఆకాంక్షిస్తు వేమన చిన్నచిన్న పదాలతో ఎన్నో పద్యాలను రచించారన్నారు. వేదాల సారం, జీవిత సారాన్ని రంగరించి రచన చేసిన ఘనత వేమనదని వివరించారు. సురేంద్రనాథ్ గారు మాట్లాడుతూ వేమన రచనలతోనే సాహిత్యానికి బీజం పడిందన్నారు. సామాన్య భాషలో సామాన్యులకు అర్థమయ్యేట్లు రాసిన ఘనత వేమనదని తెలిపారు. శ్రీమతి జగదీశ్వరి గారు వేమన పుట్టుపూర్వోత్తరాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.రెడ్డి గారు మాట్లాడుతూ ఆంధ్రమహాసభవారు ఈ రోజు వేమన అంశాన్ని ఎంపిక చేసుకోవాలన్న ఆలోచన కలగడం ఎంతో అద్భుతమన్నారు. మహాత్మగాంధీ, డా॥ అంబేద్కర్ తదితరుల సిద్ధాంతాలను ఏనాడో వేమన వెలువరించారన్నారు. ఆంధ్రమహాసభ అధ్యక్షులు శ్రీమూల సిద్ధారెడ్డి గారు, ప్రధానకార్యదర్శి శ్రీ భోగ సహదేవ్ గారు లిటరరి మరియు జింఖానా ఉపాధ్యక్షుడు డా॥ విజయసారధి గారు, సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షుడు కె. భాస్కర్‌రెడ్డి గారు, గట్టు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన తెలుగు ప్రజలు...

లిటరరి జింఖాన సంయుక్త కార్యదర్శి శ్రీ నడిమెట్ల యెల్లప్ప గారు వందన సమర్పణ గావించారు.

**తేది 28-9-2008 ఆదివారం సా॥ 6 గం॥లకు సుప్రసిద్ధ సినీ నటుడు, దర్శకుడు, రచయిత, పత్రిక సంపాదకుడు, శ్రీ రావి కొండలరావు దర్శకత్వం వహించి, నటించిన హాస్య నాటిక "వైకుంఠపాళీ"**



వైకుంఠపాళీ నాటికలోని సన్నివేశం



రావి కొండలరావు గారిని సన్మానిస్తున్న మహాసభ కార్యవర్గం

**శ్రీ** రావి కొండలరావు గారు నటించి, దర్శకత్వం వహించిన హాస్యనాటిక 'వైకుంఠపాళీ' నవ్వుల పువ్వులు పూయించి, ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ సి.వి.ఎస్. ప్రసాద్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీమతి పి. భానుమతి శర్మ గారి ప్రార్థనాగీతంతో మొదలై, శ్రీ వాడ్రేవు వెంకట సత్యప్రసాద్ గారి సంక్షిప్త పరిచయంతో నాటిక ప్రదర్శించారు.

నాటిక ప్రదర్శన అనంతరం రావి కొండలరావు, కోట శంకర్ రావు, అల్లు రమేష్, ఆర్.పి. గంధం, దేవి తదితరులు వినిపించిన జోక్స్, స్కిడ్స్, ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంది.

రావి కొండల రావు గారు సినీ నాటక రంగంలో 50 ఏళ్ళు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆయన్ని సత్కరించారు.

రావి కొండలరావు గారు మాట్లాడుతూ తాను 500పైగా సినిమాలలో నటించానంటే నాటక రంగమే ప్రేరణఅని తెలుగు సంస్కృతిని, నాటకాలనూ పోషిస్తున్నది ఆంధ్రులేనని, అందుకు ముంబాయిలోని ఆంధ్రమహాసభ ఎంతో కృషి చేస్తోందని, ఈ సన్మానం జీవితంలో మర్చిపోలేనన్నారు. నటి రాధాకుమారి, కోట శంకర్ రావు గారు కూడా ప్రసంగించారు. ఈ నాటి నాటికను తిలకించెందుకు ముంబాయి నలుమూలల నుంచి వచ్చిన ఆహుతులను, వారు వేసే కేరింతలను చూసి ఎనలేని సంతోషాన్ని ప్రకటించారు. తన సినీ జీవిత అనుభవాలను వివరించారు. పదో ఏట నుండి నాటకాలు వేస్తున్నాని, తాను మొదటిసారిగా 1958 లో ఎన్.టి.ఆర్.సావిత్రితో కలిసి 'శోభ' చిత్రంలో నటించానని అన్నారు. ఇటీవల విడుదలైన చిత్రం 'మీ శ్రేయోభిలాషి' తో కలిపి మొత్తం 500కి పైగా చిత్రాలలో నటంచారని తెలిపారు.

అధ్యక్షులు మూల సిద్దారెడ్డి మాట్లాడుతూ నాటకం, నాటికలు తెలుగు సాంప్రదాయ కళలని, వాటిని విస్మరించే ప్రసక్తే లేదని అన్నారు. ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా నిర్ధిష్ట సమయాల్లో నాటకాల ప్రదర్శనకు కట్టుబడి ఉంటామని రావి కొండలరావు లాంటి గొప్ప వ్యక్తి మహాసభకు రావడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్ మాట్లాడుతూ ఆంధ్ర మహాసభలో నాటకోత్సవాలు జరుపుతామని, వీటితో నాటకాలకు పునర్జన్మనిస్తుందని ప్రకటించారు.

సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షుడు కె. భాస్కర్‌రెడ్డి గారు కార్యక్రమాన్ని నిర్వహించగా, సంయుక్త కార్యదర్శి గట్టు నర్సయ్య వందన సమర్పణచేశారు.



నాటికకు హాజరైన ప్రేక్షకులు...



రావి కొండలరావు



కళాకారులను సన్మానిస్తున్న ఎల్. వి. రావు

## తేది 02-10-2008 గురువారం సా॥ 7 గం॥లకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అనుమాండ్ల భూమయ్య గారికి ఘనంగా సన్మానము

**మ**హాత్మగాంధీ జయంతి రోజున అనగా అక్టోబర్ 2, 2008 గురువారం నాడు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ. అనుమాండ్ల భూమయ్య గార్కి ఆంధ్రమహాసభలో ఘనంగా సన్మానం జరిగింది. మొదట ప్రొ. భూమయ్య గారితో సభాధ్యక్షులు మర్రి జనార్ధన్, ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్, ధర్మకర్త మండలి చైర్మెన్ రాంమూర్తి మహిళశాఖ అధ్యక్షురాలు శ్రీమతి కమలా కుమారి గారితో జ్యోతి ప్రజ్వలన చేయగా వ్యాఖ్యాతగా డా॥ విజయసారధి వ్యవహరించారు. భోగ సహదేవ్ గారు ముంబాయి, భీవండి నుండి విచ్చేసిన వివిద సంస్థ ప్రముఖులకు స్వాగతం పలికారు.



ప్రొ. అనుమాండ్ల భూమయ్య గారిని సన్మానిస్తున్న మహాసభ కార్యవర్గం



సంబోదిస్తున్న తెలుగు విశ్వవిద్యాలం ఉపకులపతి ప్రొ. అనుమాండ్ల భూమయ్య

ప్రొఫెసర్ భూమయ్యగారు తన ప్రసంగం సుమారు 2 గం॥ల పాటు సాగిస్తు.... ముంబాయిలో తెలుగు సంస్థలు ఎంతో కృత నిశ్చయంతో అభివృద్ధి పనులు చేస్తున్నాయని, భాషా, సాహిత్యాల వికాసానికి చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు. ముంబాయి యూనివర్సిటిలో తెలుగు పీఠం ఏర్పాటు చేయవల్సిందిగా ప్రభుత్వానికి సూచిస్తామని ఆయన హామి ఇచ్చారు. ఆంధ్రమహాసభ ఆధ్వర్యంలో వెలువడుతున్న మాస పత్రిక **'దర్పణం'** చూసి, పరాయి రాష్ట్రం నుండి పత్రిక వెలువడడమే అభినందనీయమైన విషయమని సంపాదకీయ వర్గాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా నన్నయ్య భారతం, విశ్వనాథ కల్పవృక్షం, స్వీయ రచన జ్వలిత కౌసల్య నుంచి కొన్ని పద్యాలు పాడి వినిపించారు.

సభాధ్యక్షుడు మర్రి జనార్ధన్ మాట్లాడుతూ ప్రొఫెసర్ భూమయ్య గారిని సన్మానించే అవకాశం లభించడం తన అదృష్టమని, తెలుగు విశ్వవిద్యాలయం సహకారంతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని, ముమ్ముందు కూడ ఎంతో సహకార్యము లబిస్తదని కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముంబాయిలోని ప్రముఖ సంస్థల ప్రతినిధులతో పాటు భీవండి నుండి తెలుగు శిక్షణ సంస్థ తరపున బైరి రామస్వామి, డా॥ పాము మనోహర్, ఆంధ్రమహాసభ మాజీ అధ్యక్షులు కొత్తపల్లి రమేష్‌బాబు, మల్లికార్జున రెడ్డి, ముంబాయి ప్రాంతీయ పద్మశాలి మహాసభ అధ్యక్షులు సైవె రాములు గారు, వివేక గ్రంథాలయం అధ్యక్షుడు ద్యావరశెట్టి వెంకటేశ్వర్లు, బడుగు విశ్వనాథ్, జిందం నారాయణ, ఓ. సుబ్రహ్మణ్యం, సూరత్ నుండి వచ్చిన మేడిపెల్లి లక్ష్మీనారాయణ, పి.జి.ఎస్.ఏ. అధ్యక్షుడు అడ్వకేట్ సబ్బని రాందాస్, రచయిత అంబల్ల జనార్ధన్, కవి సంగెవేని రవీంద్ర, ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటి ఉపాధ్యాయులు, కవి మచ్చ ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. తద్వార భూమయ్య గారికి ఘనంగా సన్మానించారు. సంయుక్త కార్యదర్శి గట్టు నర్సయ్య వందన సమర్పణచేసారు.

## తేది 5-10-2008 ఆదివారం మహిళాశాఖ అధ్వర్యంలో సీతాకళ్యాణం మరియు బార్బి బొమ్మల కొలువు సా॥ 4.30 గం॥లకు

శ్రీమతి బొద్దుపల్లి కమలాదేవి గారిచే పసుపు కుంకుమలు పంచబడినవి. ఇట్టి కార్యక్రమానికి మహిళలందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని ఎంతో ఎత్తున విజయవంతం చేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో నవరస అకాడమీ ఆఫ్ ఇండియన్ క్లాసికల్ డ్యాన్స్ వారు 'సీతాకళ్యాణం' భరతనాట్య శైలితో నృత్య నాటకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మహాసభ మహిళా శాఖ అధ్యక్షురాలు శ్రీమతి కమలకుమారి



బార్బి బొమ్మల కొలువులో మహిళా శాఖ

మరియు మహిళా శాఖ కార్యదర్శి శ్రీమతి వాణిరావు గార్లతో పాటు మహిళా శాఖా కమిటి సభ్యులందరు పాల్గొని ఎంతో ఘనంగా నిర్వహించారు.



'సీతా కల్యాణం' భరతనాట్య శైలిలో పాల్గొన్న నవరస డ్యాన్స్ అకాడమి



శ్రీమతి బొడ్డుపల్లి కమలాదేవిని సన్మానిస్తున్న మహిళా శాఖ అధ్యక్షురాలు శ్రీమతి కమల కుమారి

**తేది 12-10-2008 ఆదివారం సా॥ 6 గం॥లకు తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో ప్రఖ్యాత శాస్త్రీయ గాయకురాలు డా॥ శోభారాజు గారిచే అన్నమాచార్య కీర్తనల గానాలాపన**

ప్రముఖ శాస్త్రీయ గాయకురాలు డా॥ శోభారాజ్ గారిచే అన్నమయ్య కీర్తనల గానాలాపన జరిగింది. డా॥ శోభారాజ్ ఆలపించిన "కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు....", "అదివో అల్లదివో శ్రీహరి వాసము ......", "జో అచ్యుతానంద జోజో ముకుందా..." మొదలగు గీతాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామిక వేత్త మహీంద్ర అండ్ మహీంద్ర కంపెని ఉపాధ్యక్షుడు కృష్ణదాస్ హాజరయ్యారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ శోభారాజు గారి గానాన్ని అప్పట్లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, దివంగత మాజి ప్రధాని పి.వి. నరసింహరావు, మాజి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఎంతో ప్రశంసించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, శ్రీమూల సిద్దారెడ్డితో పాటు ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్, ఉపాధ్యక్షులు మర్రి జనార్ధన్, భాస్కర్‌రెడ్డి, విజయ సారధి, నడిమెట్ల ఎల్లప్ప, మహిళాశాఖ అధ్యక్షురాలు శ్రీమతి కమల కుమారి, ధర్మకర్తల మండలి చైర్‌మెన్ - బి.హెచ్. రాంమూర్తి గారు పాల్గొన్నారు. సాంస్కృతిక శాఖ సంయుక్త కార్యదర్శి గట్టు నర్సయ్య గారు వందన సమర్పన చేశారు.



డా॥ శోభారాజు గారితో ఆంధ్ర మహాసభ కార్యవర్గం



డా॥ శోభారాజు గారిచే అన్నమాచార్యుల కీర్తనల గానాలాపన




**Visit Our New Website**

**www.thebombayandhramahasabha.com**

You can view coming program schedules, activities photographs, even 'Darpanam' & many more...

## తేది 19-10-2008 ఆదివారం సా॥ 6 గం॥లకు ఆంధ్ర కోయిల కె. శివప్రసాద్ గారి ఈలపాట సంగీత కచేరి.




ఈల పాట వినిపిస్తున్న కె. శివప్రసాద్ బృందం



కె. శివప్రసాద్ గారిని సన్మానిస్తున్న ముఖ్య అతిథితో మహాసభ కార్యవర్గ

ఆంధ్రకోయిలగా ప్రసిద్ధి చెందిన శివప్రసాద్ మధురమైన ఈలపాట గానంతో ఆహుతులను అలరించారు. మనసును దోచే ఎన్నో మధురమైన తెలుగు పాటలను అన్నమయ్య కీర్తనలు, హిందీలోని "సారే జహాసే అచ్చా" తదితర ముఖ్యమైన పాటలను ఈల పాటలతో వినిపించారు. ఈల పాట రాఘురామయ్య తనకు ఆదర్శమని తన ప్రసంగంలో తెలిపారు. ముఖ్య అతిథి రిలయన్స్ ఇండస్ట్రీస్ ఉపాధ్యక్షులు కె.వి.వి.వి.ఎస్. మూర్తి ద్వార శివప్రసాద్‌ను సన్మానించారు.

## తేది 19-10-2008 ఆదివారం సా॥ 7 గం॥లకు శ్రీ సుద్దాల అశోక్ తేజ గార్కి ఘనంగా సన్మానము



సుద్దాల అశోక్ తేజ

"నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతిచ్చాను" అంటూ ఠాగూర్ చిత్రంలో రాసిన పాటతో ఆంధ్రదేశంలోనే కాక యావత్ భారత దేశంలో ఉర్రుతలూగించి, జాతీయ అవార్డు గ్రహించుకున్న గొప్పకవి, రచయిత గాయకుడు శ్రీ సుద్దాల అశోక్‌తేజను ఆంధ్రమహాసభలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఉపాధ్యక్షుడు కె.వి.వి.వి.ఎస్.మూర్తి చేతులమీదుగా ఘనంగా సన్మానం జరిగింది. మహాసభ లిటరరి జింఖాన ఉపాధ్యక్షుడు డా॥ విజయ్ సారధి అశోక్‌తేజను పరిచయం చేస్తు బడుగు జీవుల వేదల్ని తన పాటల్లో వినిపిస్తున్న సుద్దాల ఒక నడుస్తున్న అగ్నిగుండం అని కొనియాడారు.

సుద్దాల అశోక్ తెజా తన ప్రసంగంలో మాట్లాడుతూ బాల కార్మికుడిగా తాను పడిన బాధలు, తండ్రి అసహాయత, తల్లి ప్రేమ, వంటి మానవ సంబంధాలపై అద్భుతమైన పాటలు పాడి వినిపించారు. మహిళలపై, యువకులపై ముఖ్యంగా రైతులపై పాడిన పాటకు ప్రేక్షకుల చప్పట్లతో ఆంధ్ర మహాసభ దద్దరిల్లింది. గట్టు నర్సయ్య గారు సుద్దాల అశోక్ తేజపై పాడిన పాట సభికుల్ని అలరించింది. ఈల పాట శివప్రసాద్ గారిని మరియు సుద్దాల అశోక్ తేజ గారిని మహాసభ మెమెంటో, శాలువా, పుష్పగుచ్ఛతో సన్మానించారు.



అశోక్ తేజ గారి చర్చాగోష్ఠిలో పాల్గొన్న సాహితి ప్రియులు

ముఖ్య అతిథి రిలాయన్స్ ఉపాధ్యక్షుడు కె.వి.వి.ఎస్. మూర్తి , అధ్యక్షులు మూల సిద్ధారెడ్డి, భోగ సహదేవ్ గార్లచే సన్మానం జరిగింది.

మహాసభ ఉపాధ్యక్షులు మర్రి జనార్ధన్, కె. బాస్కర్ రెడ్డి, బి.ఓ.టి చైర్మేన్ వినాయక రామరావు, బి. శేషు, నడిమెట్ల యెల్లప్ప, దాస చంద్రకాంత్, సంగెవేని రవీంద్ర, పిల్లమారపు గంగాధర్, బింగి సత్యనారాయణ, యెలిగేటి రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



సుద్దాల అశోక్ తేజ గారికి ఘనంగా సన్మానం



ముఖ్య అతిథి కె.వి.వి.వి.ఎస్. మూర్తి ని సన్మానిస్తున్న కార్యవర్గం



సభను ప్రసంగిస్తున్న అధ్యక్షులు మూల సిద్ధారెడ్డి

## తేది 26-10-2008 ఆదివారం సా॥ 7 గం॥లకు రవిచంద్ర గారి ఇంద్రజాల ప్రదర్శన మరియు సోమల్ రాజేశ్వర్ రావు దర్శకత్వంలో 'గుండెలు మార్చబడును' నాటిక

ఆంధ్రమహాసభలో మరో రెండు అద్భుతమైన కార్యక్రమాలు ఒకే రోజున మొదలు హైదరాబాద్‌కు చెందిన మూగ, బధిరి మెజిషియన్ చెరువు రవిచంద్ర చేసిన ఇంద్రజాలం సభికుల్ని ఆశ్చర్యపరిచింది. అమెరికాలో జరిగిన ఇంద్రజాల పోటీల్లో మూడోస్థానం పొంది, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్‌లో కెక్కి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చే సన్మానం తీసుకొని ఆంద్రమహాసభలో తన మ్యాజిక్ ట్రిక్కులు ప్రదర్శించి సభికుల్ని విస్మయ పరిచారు. రవిచంద్ర గారికి సభికులందరు ఆడిటోరియంలో లేచి నిలబడి అభినందనలు తెలిపారు.




మ్యాజిక్ ట్రిక్‌తో మ్యాజిషియన్ చెరువు రవిచంద్ర

అనంతరం సోమల్ రాజేశ్వర్ రావు దర్శకత్వంలో 'గుండెలు మార్చబడును' అనే హాస్యనాటిక ప్రదర్శించారు. ఒకరి గుండె ఇంకొకరికి మార్చడంతో మానవ జీవనంలో ఏర్పడిన గందరగోళాన్ని ప్రదర్శించారు.

ఈ నాటికలో పాత్రదారులు ఆంధ్రమహాసభ సభ్యులు కావడం విశేషం. రామచంద్రమూర్తి ఉరఫ్ రమాదేవి పాత్ర పోషించిన ఎల్.వి. లింబాద్రి, గుండె మార్పిడి వల్ల చిన్న పిల్లాడి లక్షణాలు వచ్చిన కుక్కుటేశ్వర్ రావు పాత్రలో గుడుగుల ప్రకాశ్, గోవిందయ్య పాత్రలో సోమల్ రాజేశ్వర్‌రావు కడుపుబ్బ నవ్వించారు. గుండెలు మార్చే డాక్టర్‌గా ముక్కమాల సత్యనారాయణ, నరసింహ మూర్తిగా నడిమెట్ల యెల్లప్ప, కోటేశ్వర్‌రావుగా అప్పారి సత్యనారాయణ, మల్లుగా యూ.ఎన్. శర్మ, సోమల్ శ్రీకాంత్ మొదలగు వారు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించారు.




రవిచంద్రను సన్మానిస్తున్న ముఖ్య అతిథి రావూరి శ్రీనివాస్







గుండెలు మార్చబడును హాస్య నాటకలో ప్రదర్శిస్తున్న కళాకారులు సోమల్ రాజేశ్వర్ రావు, ముక్కమాల సత్యనారాయణ, జి. ప్రకాశ్, ఎల్వీ లింబాద్రి, ఎన్. యెల్లప్ప, అప్పారి సత్యానారాయణ

“హెచ్.డి.ఎఫ్.సి.” సీనియర్ ఫండ్ మేనేజర్ శ్రీ రావూరి శ్రీనివాస్ గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు చెరువు రవిచంద్ర గారిని మరియు నాటికలోని కళాకారులను సన్మానించారు.


ఈ కార్యక్రమానికి మహాసభ కార్యవర్గం లోని అధ్యక్షులు మూలసిద్ధారెడ్డి, ప్రధాన కార్యదర్శితో పాటు ఉపాధ్యక్షులు కె. భాస్కర్‌రెడ్డి, పిల్లమారపు గంగాధర్, అనుమల్ల రమేష్, రావి సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు. సంయుక్త కార్యదర్శి గట్టు నర్సయ్య గారు వందన సమర్పణగావించారు.


స్థానిక కళాకారులతో... మహాసభ కార్యవర్గం

**53వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణవేడుకలు :**

**తేది 1-11-2008 శనివారం సా॥ 6.30 గం॥లకు కళాతపస్వి డాక్టర్ కె. విశ్వనాథ్ గారికి ఆత్మీయ సన్మానము**

ఆంధ్రరాష్ట్ర అవతరణదినోత్సవం పురస్కరించుకొని, శనివారం ఆంధ్రమహాసభ ఆవరణలో కళాతపస్వీ, పద్మశ్రీ డా॥ కె. విశ్వనాథ్ గారిని ముఖ్య అతిథి, మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ గ్రేటర్ ముంబయి జయింట్ కమిషనర్ శ్రీమతి వి. రాధ (IAS) గారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాధా గారు మాట్లాడుతూ, ప్రతి సినిమాను సందేశాత్మకంగా తీర్చిదిద్దిన ఘనత డా॥ విశ్వనాథ్ గారికే దక్కిందన్నారు. చలన చిత్రాల ద్వారా సాంప్రదాయా, సంస్కృతులను ప్రసిద్దదర్శకులు విశ్వనాథ్ గారు తెలియ చెప్పారని రాధగారు కొనియాడారు. తెలుగు ప్రజలు ఆయనను చూసి గర్వపడుతున్నారని, అంత గొప్ప వ్యక్తి అయిన ఆయనను సత్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రధాన కార్యదర్శి భోగ సహాదేవ్ మాట్లాడుతూ మూడు రోజులపాటు కూర్చోని కచేరి విన్నగాని ప్రేక్షకులు కదలకుండ వింటారని ప్రశంసించారు. ఈ సందర్భముగా ఆంధ్రమహాసభ యొక్క వెబ్‌సైట్ www.thebombayandhramahasabha.com ను విశ్వనాథ్ గారు ఆవిష్కరించారు.


కళాతపస్వీ , పద్మశ్రీ కె. విశ్వనాథ్ గారు

**మంత్ర ముగ్దుల్ని చేసిన సంగీత విభావరి :**

నంది అవార్డు గ్రహీత వినోద్ బాబు బృందం, సంగీత సితారే ఆర్కెస్ట్రా ప్రేక్షకులని విశేషముగా ఆకట్టుకుంది. డా॥ విశ్వనాథ్ గారు దర్శకత్వం వహించిన చిత్రంలోని పాటలను పాడటం ఆహూతలచే పదే పదే చప్పట్లు కొట్టించింది. ముందుగా “మా తెలుగు తల్లికి, మల్లెపూదండ” గానాలపనతో కార్యక్రమం మొదలైంది. ఎచట సరస్వతి సతి అనేక కళాంజలిలు అందకలిగినే అనియువ గాయకుడు రమణభరద్వాజ్ సరస్వతి రాగంలో విశ్వనాథ్ గార్కి స్వాగతం పలికారు.


వినోద్ బాబు బృందంచే సంగీత విభావరి


ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు హాజరైన ప్రేక్షకులు

శంకరాభరణం, స్వాతికిరణం, శ్రుతిలయలు, ఆత్మగౌరవం, సాగర సంగమం, సిరివెన్నెల, ఉండమ్మ బొట్టుపెడతా, స్వర్ణకమలం,

సీతామాలక్ష్మి, సప్తపది, సిరిసిరిమువ్వ, తదితర పాటలను యువగాయనీ గాయకులు ఆలపించి అలరించారు. వినోద్ బాబుతో పావని, పూర్ణిమ, అపూర్వ, జయకుమార్, సహదేవ్, భరద్వాజ్, అద్భుతంగా గానాలాపన చేసి సబికుల మన్ననలు అందుకున్నారు.

ఈ సందర్భంగా గాయకులు, ఆర్కెస్ట్రా కళాకారులను, విశ్వనాథ్ గారు సత్కరించారు. రాధను మహాసభ అధ్యక్షుడు యం.సిద్దరెడ్డి సన్మానించారు.



కళాతపస్వికి వేద మంత్రాలతో ఘన సన్మానం ...

కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన శ్రీరాం చిట్స్ (మహారాష్ట్ర) లిమిటెడ్ యొక్క సి.ఇ.ఓ. శ్రీ జి.ఎం. జిలాని గారు, ఆంధ్రాబ్యాంక్ యొక్క ముంబాయి జోన్ జనరల్ మేనేజర్ శ్రీ ఆంజనేయ ప్రసాద్ గారి స్థానంలో మాటుంగా బ్రాంచి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గారు హాజరయ్యారు.



కె. విశ్వనాథ్ గారిని సన్మానిస్తున్న మ్యునిసిపల్ జాయింట్ కమీషనర్ శ్రీమతి వి. రాధా

ఆంధ్రమహాసభ అధ్యక్షులు సిద్ధారెడ్డి మాట్లాడుతూ సెలవుకాని రోజున కార్యక్రమాలు నిర్వహిస్తే విజయంతం కావన్నవాదన తప్పని ముంబాయి లోని తెలుగు ప్రజలు నిరుపించారన్నారు.

మహాసభలోని కార్యవర్గం, ధర్మకర్తల మండలి, మహిళాశాఖ వారు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారు.

కల్చరల్ ఉపాధ్యక్షుడు కె. భాస్కర్‌రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించగా సంయుక్త కార్యదర్శి గట్టు నర్సయ్య వందన సమర్పణచేశారు.

## తేది 16-11-2008 ఆదివారం సా॥ 6 గం॥లకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య టి. గిరిశంకర్ గారికి ఘనంగా సన్మానము

మహారాష్ట్రలో ఆంధ్ర రాష్ట్రం కంటే తెలుగు సజీవంగా ఉందని, తెలుగుకు ప్రాచీన హోదా లభించడానికి ఆంధ్రులతో పాటు దేశ విదేశాల్లో ఉన్న తెలుగువారు, ముఖ్యంగా ముంబాయి తెలుగు వారు ప్రధాన పాత్ర పోషించారని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య టి. గౌరిశంకర్ గారు తెలిపారు. మహారాష్ట్రలో తెలుగు కవిత్వం స్థాయి అద్వితీయంగా ఉందని ఆయన అభినందించారు.



ఆచార్య గౌరి శంకర్ గారిని సన్మానిస్తున్న మర్రి జనార్ధన్, భోగ సహదేవ్

మహారాష్ట్రలో తెలుగువారి సమస్యలను ప్రభుత్వంతో చర్చించి త్వరలోనే మహారాష్ట్రలో ఒక హౌస్ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.



ప్రసంగిస్తున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య గౌరి శంకర్

ప్రాచీన భాషా హోదావల్ల దాదాపు వంద కోట్ల గ్రాంటు ఉంటుందని దాని ద్వారా ఎందరో కవులకు, పండితులకు, ఇతర రాష్ట్రాల వారికి ఎన్నో విధాలుగా లాభదాయకముగా ఉంటుందని వివరించారు.

ఈ సందర్భంగా భీవండి, అంబర్‌నాథ్, కళ్యాణ్, వాషి, పన్వెల్, ముంబాయిలోని అనేక సంస్థల వారు గౌరిశంకర్ గారి సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తేది 3-12-2008 బుధవారం సా॥ 7 గం॥లకు త్యాగమూర్తులకు శ్రద్ధాంజలి



విధ్యంసమే వారి లక్ష్యం, ప్రాణాలు తీయడమే తప్ప మానవత్వం ముచ్చకైనా కానరాని రాక్షసుల వారు. అలాంటి వారితో ప్రాణాలకు తెగించి పోరాడి వారి పీచమనిచారు మన జవానులు. ఉగ్రవాదుల వద్ద బందీలుగా ఉన్నవారిని విడిపించేందుకు తమ ప్రాణాలకు సైతం లెక్క చేయని వారి ధీరత్వానికి బొంబాయి ఆంధ్ర మహాసభలో వివిధ సంస్థల నుండి ప్రతినిధుల ద్వార శ్రద్ధాంజలి వహించి జేజేలు పలికారు.

జననీ జన్మభూమిచాశ్చా... అంటు, ప్రాణం కంటే జన్మభూమికే సైనికులు ప్రధాన్యత ఇస్తారనిడానికి ఈ ఘటనే ఓ నిదర్శనం. ఆర్థిక రాజదాని ముంబాయిపై దెబ్బ తీసే ప్రయత్నం చేసిన ఉగ్రవాదుల్ని హతం చేసిన మన హీరోలకు (హేమంత్ కర్‌కరే, సందీప్ ఉన్నీకృష్ణన్, సాలస్కర్, కాంప్టే మరియు ఇతర జవానులు) ఇన్‌స్పెక్టర్ జనరల్, మహారాష్ట్ర హ్యూమెన్ రైట్స్, డా॥ డి. కణకరత్నం గారిచే శ్రద్ధాంజలి జరిపారు.




ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్ మాట్లాడుతూ "ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి సమాచారం ఉన్న సబంధిత విభాగాలాకు వెంటనే తెలియజేయాలి. ప్రతి ఒక్కరు ఒక సైనికునిగా మారి దేశ భద్రత వ్యవస్థను బలోపేతం చేయాలి." సంకు సుధాకర్ గారు మాట్లాడుతూ "పార్లమెంటు పై దాడికి పాల్పడిన వారిని శిక్షించలేని స్థితే మరిన్ని దాడులకు ఆస్కారమిచ్చింది" అని అన్నారు. పోతు రాజరాం గారు మాట్లాడుతూ "దేశంలోని పోలీసు భద్రత వ్యవస్థ 40% పైగా రాజకీయ నాయకులకే సరిపోవడం లేదు, కాబట్టి సామాన్యులకు ముమ్ముందు కూడా ఘోర పరిస్థితుల పాలు కావచ్చునని" అన్నారు.

"స్థానికంగా అరాచక శక్తులకు సహకరించడమే ఈ పరిణామాలకు కారణం." అని పి.వి. నరసింహం గారు పలుకుతూ "దేశాన్ని రక్షించుకునెందుకు యువత ముందుండాలి, ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి కఠిన శిక్షలు అమలు చేయాలి. రాజకీయ విబేదాన్ని పక్కన పెట్టాలి" అని హెచ్చరించారు. యెల్ది సుదర్శన్ గారు మాట్లాడుతూ "60 గంటలకుపైగా సాగిన పోరాటంలో మన జాతీయ భద్రతా దళాలు, మహారాష్ట్ర పోలిసు, పారమిలిటరి దళ చూపిన ధైర్యత్వానికి జేజేలు. వారి త్యాగాలకు స్మరించుకుంటూ జనం మనసులు గెలిచిన మన దళం పై కవితా చదివారు.



మచ్చ ప్రభాకర్ గారు మాట్లాడుతూ "అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ముందున్నందును, పాకిస్తాన్ లాంటి దేశాలు ఇది సహించలేక పోతున్నారు. అమాయకులను బలిగొంటున్న ఉగ్రవాదులను ఉరితీయాలంటూ, ప్రజలను కాపాడిన కమాండోలకు హాట్సాఫ్ చేశారు...

అనంతరం ఆంధ్ర మహాసభ యొక్క అధ్యక్షులు మూల సిద్ధారెడ్డి ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్, ధర్మకర్తల మండలి చైర్మెన్ బి. ఎచ్. రాం మూర్తి, తాటికొండ భూమేశ్వర్, డా॥ వి. చంద్ర శేఖర్, గట్టు నర్సయ్య, నడిమెట్ల యెల్లప్ప, అనుమల్ల రమేశ్, దాస చంద్రకాంత్, యెలిగేటి రాజ్‌కుమార్, పి.గంగాధర్, ఎస్. రవీంద్ర, జి. ఎం. శర్మ, మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■■■




### నిండు సున్నా... వ్యాపారం



**టీచర్** : (పాత విద్యార్థిని చూసి) ఒరే రవీ! నీవు చదువుకునేటప్పుడు చదువులో అన్నీ గుండుసున్నా మార్కులు తెచ్చుకునేవాడివి – ఇప్పుడేం చేస్తున్నావు ?

**రవి** : గ్రుడ్ల వ్యాపారమండీ !

### ఎం మ్యాచింగ్ !



భార్యాభర్తలు స్కూటర్‌పై పోతున్నారు

**భార్య:** ఏమండోయ్! మీ హెల్మెట్టూ, నా చీరా మ్యాచయ్యాయి.

**భర్త** : సర్లే, కదలకుండా కూర్చో! లేకపోతే మనస్కూటరూ, ఎదురుగా వస్తున్న బస్సు మ్యాచయిపోతాయి.

### నాన్న... మీకు తెలుసా



**తండ్రి** : ఒరేయ్ ఆ ఎదురింట్లో రాముకి లెక్కల్లో నూటికి తొంభై మార్కులు వచ్చాయట–తెలుసా ?

**కొడుకు** : వాళ్ళనాన్నకు ప్రమోషన్ వచ్చి జీతం వెయ్యిరూపాయలు పెరిగిందట – ఆ విషయం


### హెల్మెట్ రూల్




**తల్లి** : అదేమిటీ, అల్లుడికి పిల్లల్నెత్తుకోవటమే రాదన్నావు... చక్కగా ఎత్తుకుంటూంటే..

**కూతురు** : హెల్మెట్ రూల్ వచ్చిన తర్వాత, స్కూటర్‌ను పార్క్‌చేసి హెల్మెట్‌ను మోసుకెళ్ళే అలవాటులో యిది కూడా వచ్చేసిందిలే...

### ఎలా చెప్పను



**తండ్రి** : మీ హిస్టరీ టీచర్ నీకేం తెలియదంటుంది నిజమేనా?

**కొడుకు** : మా టీచర్ ఎప్పుడూ నేను పుట్టకముందు జరిగిన విషయాల గురించి అడుగుతుంది ఎలా చెప్పను?

### బెర్తులు ఖాళీ



**సింగన్న** : రైల్లో రాత్రంతా కలత నిద్రే నాకు అప్పర్ బెర్త్‌లో నాకు నిద్ర పట్టదు

**బక్కయ్య** : కింద బెర్త్ చెప్పి ఎక్సేంజ్ చేసుకోవలసింది.

**సింగన్న** : పిచ్చివాడా ఆ మాత్రం నాకు తెలీదనుకున్నావా? కింద బెర్తులు రెండు ఖాళీనే వాటిల్లో పాసింజర్లు ఉంటే కదా అడగడానికి

### విశ్వాస కుక్క



**పెం**పుడు కుక్కలంటే ఇష్టమున్న ఆనంద్ షాపు కెళ్ళి ఓ కుక్క రేటు అడిగాడు. ఐదువందలు చెప్పాడు షాపు యజమాని.

"ఐదు వందలు ఇచ్చినా విశ్వాసం వుంటుందంటావా?" అడిగాడు ఆనంద్.

"ఉంది కనుకనే రెండుసార్లు అమ్మేసినా తిరిగి నా దగ్గరకు వచ్చింది" అని నోరు జారాడు యజమాని.

### మార్కు జోకు



"**ప**క్కింటి అబ్బాయికి లెక్కల్లో నూటికి తొంబై తొమ్మిది మార్కులు వచ్యాయట!"

"మిగతా ఆ ఒక్క మార్కు ఏమైంది?"

"అది మన అబ్బాయికి వచ్చింది !"

# స్వప్న మండలం

సాహితీ దర్పణం

క
వి
త

స్వప్న మండలం
నేనొక స్వప్నాన్ని వెంటాడుతున్నాను
ఫలితంగా మెలకువను పోగొట్టుకున్నాను
నా స్వప్నం మనసు తోటలోంచి
తప్పించుకు పోయిన మాయలేడి...
కనురెప్పల కంచెను దూకి పరుగెత్తిన 'కంగారూ'...
దాని పొట్టలో పసిపాపలా నేను!
చెంగు చెంగున గెంతే నా స్వప్నం
నన్ను గతుక్కుమనే గతుకుల అయోమయంలో పడేస్తుంది...
నాకు సన్నిహితంగా ఉండే సుదూరం అది
నన్ను అసత్యంగా మార్చే సత్యం అది
నన్ను బ్రతికించే మృత్యువు అది....
నన్ను మిథ్యా ఇంద్రధనస్సుగా మార్చే కన్నీటి చుక్క అది....

నేను నా స్వప్నాన్ని వెంటాడుతున్నాను...
వాస్తవాల కాంతి నేత్రాల వలయాలు దాటి,
అనుభవాల హాలహాలాల సముద్రాల కెరటాల మీదుగా
తప్పించుకుపోయిన
నా ఊహానుభూతుల స్వప్న కన్యను వెంటాడుతున్నాను..!
కంటి కందకుండా కదలిపోయే కల అది
ఎప్పుడూ అవతలి తీరానికి పారిపోయే అల అది!
ఒక ఉన్మత్త క్షణంలో పుట్టి,
మరో తన్మయ రోచిస్సులో పెరిగి
ఇంకొక ఆత్మీయ వీచికతో సౌందర్యాన్నద్దుకుని
ఆపై అర్థం కాని ప్రహేళికలా అద్భుతాన్ని సృష్టించి,
అనంతరం గుండె చుట్టూ శృంగారపు వరద గుడిలా మారి,
హఠాత్తుగా మాయమై పోయిన మోహన స్వప్నమది!
నా స్వప్నాన్ని వెంటాడుతున్నాను...
ఇది పోగొట్టుకున్న స్వప్నం కాదు
పారిపోయిన స్వప్నం!
నా సామీప్యంలో నా కల ఒక కుందేలు పిల్ల
నా అన్వేషణలో నా కల ఒక మాయలేడి
మౌనంగా తపించే మనస్సులా నేను....
ఏ స్వప్న వాటికలో విశ్రమిస్తోంది నాకల?
ఏ కలల బిలంలో వ్రేలాడుతుంది స్వప్నపు గబ్బిలం ?
నేను నా స్వప్నాన్ని వెంటాడుతున్నాను...
అలసిపోయాను...
వెనుతిరిగి చూశాను... ఆశ్చర్యం !
నా కోసం మరోస్వప్నం వెతుకుతోంది
నన్ను మాయలేడిగా ... కుందేలు పిల్లలా....
సింహంలా.... వసంతంలా... గబ్బిలంలా...
వెతుకుతోంది మరో స్వప్నం!
దాని వెనుక మరో కల... ఆ మరో కల వెనుక మరో కలల అల
ఓహో !
ఇదొక స్వప్నాల వేటలా ఉంది
ఊహల దీప స్తంబాల నీడల్లో
ఊరేగుతున్న ఉన్మత్తుల బాటలా ఉంది!
తాళం చెవులు పారేసుకుని
తనకు బీరువాయేలేదని నమ్మే అసమర్థుని మాటలా ఉంది...!
అనంతమైన కలల వెన్నెలలు వాలిన కోటాల ఉంది!
నెనిప్పుడు ఒక స్వప్నమండలంలో ఉన్నాను.

– డా॥ రాళ్ళబండి కవితాప్రసాద్

## మీకు తెలుసా..?

1848లో నయాగరా జలపాతం అరగంటసేపు స్తంబించిపోయింది కారణం ? జలపాతంలోని నీరు గడ్డకట్టుకు పోవడమే..



# మంచి మాటల దర్పణం

నింద అబద్ధాన్ని అందుగా దాచేస్తుంది.



అవివేకి తలలో కళ్ళుపెట్టి నడుస్తాడు



నాగలి మంచిదైతే కొండపైనా వ్యవసాయం చేయొచ్చు



సముద్రాన్ని పొగుడు, కాని ఒడ్డు మీదే జీవించు



మాటను నమ్మితే మనిషిని నమ్మినట్టే



సాహితీ దర్పణం

కవిత

## "షహీద్"

ఉగ్రవాదుల్ని ఉక్కుపాదంతో తొక్కి
మాకు ఊపిరి పోసిన వీరుల్లారా !
ఓ శూరుల్లారా!
ఉదయించే సూర్యునిలో ఉన్నారా...
ప్రవహించే సెలయేరులో
పయనిస్తున్నారా ...
వీచే గాలిలో కొలువైనారా ...
నాల్గు దిక్కుల్లో దిక్సూచిలైనారా...
ఓ హేమంత్
ఓ విజయ్
ఓ అశోక్
అమరులైనారు మాకై
సమరయోధుల్లారా
కాపాడి మా ప్రాణాలు
ప్రమాదాలెదిరించి
మీ ప్రాణాలు అర్పించి
ఓ... మా ప్రాణదాతలూ...
ప్రణామాలు మీకు
ముంబాయి ముద్దు బిడ్డలు
మా ముంగిట మువ్వన్నెల ముగ్గులైనారు
ఎవరెస్టు శిఖరాలు మీరు
ఏ తారలో లీనమైనారు
ఎండా, వానా, గాలి జగమంతా
జాలితో వుంది మీరు లేనిలోటుతో
ఓ జాబురాయండి
మేము జేజారు గాకుండా
మీరు తలపెట్టిన "మిషన్"
ఇంకా మిగిలిపోయిందంటూ...
అలసటెరుగక మేము
మీ ఆశయాలను అమలు పరిచేట్టు
ఆశీర్వదించండి మమ్మ
మీ దివ్యదీవెనలతో
ఓ ధీరులారా...
వీర జవాను లారా...!!!




– నడిమెట్ల యెల్లప్ప (ఆనంద భారతి)

# బానిస

అనగనగా ఒక అడవి. నిజానికి అప్పుడంతా అడవే. మనుషులు, జంతువులు, మృగాలు, పక్షులూ సహజీవనం చేస్తున్న రోజులు. అంతా ఒకే వాగులో నీళ్లు తాగేవారు. ఎంతైనా మనిషి మనిషే అన్నిటితోపాటు అడవిలో వున్నా, అంతా సమానమే అంటూనే తను మాత్రం కొంచెం ఎక్కువ సమానం అని తనకు తనే తీర్మాణించుకున్నాడు.

వీలుదొరికిన చోటల్లా ఆ తీర్మాణాన్ని అమలు చేస్తూ హాయిగా బతికేస్తున్నాడు. అక్కడ చిత్తవత్తుగా పెరిగిన పచ్చికలు, అడవిలో పండినకాయధాన్యాలు తింటూ ఒక గుర్రం కొవ్వుపట్టింది. తిన్నది వంటికి పట్టేదాకా పరుగులు పెట్టేది.

కావల్సినంత శక్తి చైతన్యంతో ఆ గుర్రం చాలా గర్వంగా వుండేది. అది తిరిగే ప్రాంతంలోనే ఒక ఎలుగుబంటు కూడా వుండేది. అయితే, దాని ఆకారం, నైజం రెండూ గుర్రానికి అస్సలు నచ్చేవికావు. ఎలుగు ఎక్కడెక్కడో తిరిగి, అడ్డమైన గడ్డి తినీ, బురదలో పొర్లాడి వచ్చేది. వచ్చి, తివాచీలా పరుచుకున్న లేత పచ్చికని తొక్కి పాడు చేసేది. గుర్రం మర్యాదగా వారించినా ఎలుగు లక్ష్యపెట్టేది కాదు. "ఈనేల, నేలమీద గడ్డి అందరిదీ" అన్నట్టు చూసేది. కాని, అది నా తిండి అలా పాడుచేస్తే నీకేమొస్తుందంటే, ఎలుగు ఓ వెర్రినవ్వు నవ్వేది. గుర్రం సహాసాన్ని కోల్పోయినా ఏమి చెయ్యలేక వూరుకునేది.

కొన్నాళ్లు గడిచాయి. గుర్రం ఇలా కాదనుకుంది. ఎలాగైనా ఎలుగుబంటు పొగరు అణచాలనుకుంది. ఒక పొద్దుటిపూట సరాసరి వేటగాడి గుహదగ్గరకు వెళ్ళింది. అప్పుడే మనిషి వేటకు సరంజామా సిద్ధం చేసుకుంటున్నాడు. గుర్రం సకిలింత విని, ఏమిటి సంగతన్నాడు వేట మనిషి. అంతా వివరంగా చెప్పింది. ఎలుగు పొగరుమోతుతనం, తన ఓర్పు–అన్నీ పూసగుచ్చినట్టు చెప్పింది.

"ఎలాగైనా ఆ ఎలుగ్గొడ్డు పొగరు అణచాలి. దానికి నువ్వే సమర్థుడివి. దీనికి నే చేయాల్సినది వుంటే నేను సిద్ధం" అంది గుర్రం. మనవాడు గుర్రంలోని అసహనాన్ని పట్టుదలని పసిగట్టాడు. ఒక్క క్షణం ఆలోచించాడు. "మరి, నామీద ఇంత నమ్మకంతో వస్తే కాదనడానికి నోరెలా వస్తుంది. రంగంలోకి దిగుతాను. ఇదిగో యీ ఇనుపముక్క నోట్లో అడ్డంగా పెట్టుకో" అన్నాడు. సృష్టిలో మొదటిసారి గుర్రం నోటికి కళ్ళెం తగిలించాడు మనిషి. "ఇదిగో యీ బొంతని నీ వీపు మీద వేసుకో, నేనూ స్వారీ చేస్తూ దాన్ని వేటాడగలను" అన్నాడు. గుర్రం ఔనుకదా అని తన వీపుని బొంతతో సహా మనిషికి అంకితం చేసింది.

నోట్లో ఇనుపముక్కకి రెండు వింటినారులు కట్టి, "వాటిని నేను చేత్తో పట్టుకుంటాను. నేను ఏ నారిని లాగితే ఆ వైపు నువ్వు పరుగెత్తాలన్నమాట. సరేనా!" అన్నాడు సహాయకారి మనిషి. గంగిగోవులా తల వూపింది గుర్రం. వేటగాడు కళ్లెము, జీను చక్కగా అమరినందుకు ఆనందించాడు. తన పనికోసం తప్పదని గుర్రం అంతా భరించింది. మనిషి వెంటాడి వెంటాడి ఎలుగొడ్డుని చంపేశాడు. గుర్రం సంతోషించి పీడ విరగడ అయినందుకు "చాలా ధన్యవాదాలు ఇక దిగు" అంది. మనిషి చిన్నగా నవ్వి, "నీ పని యిప్పుడే అయింది. కాని, నా పని యిప్పుడే మొదలు" అన్నాడు. గుర్రాన్ని కట్టుకొయ్యకు కట్టేశాడు. ఇనుపముక్క, బొంత అలాగే వుండిపోయాయి.. గుర్రం కట్టుబానిస అయింది మనిషికి. గుణపాఠం నేర్చుకుంది కాని చాలా ఆలస్యంగా.

■■■

## ఒంటికాలి చెప్పు

ఒకసారి గాంధీగారు అలహాబద్ రైలు మార్గంలో ప్రయాణం చేస్తున్నారు. స్టేషన్‌లో రైలు అగగానే జనం దర్శించుకోడానికి వీలుగా ఆయన ద్వారం వద్ద నిలబడేవారు. జనం ఆయన కాళ్లు తాకటానికి తోసుకువస్తూనారు. ఈ గలభాలో ఆయన కాలి చెప్పొకటి కింద పడిపోయింది. జనం మధ్యలో ఉన్న బిచ్చగాడు ఆ చెప్పును తీసుకునేందుకు ప్రయత్నించడం గాంధీగారి కంట పడింది. వెంటనే ఆయన రెండోకాలి చెప్పునూ బిచ్చగాడివైపు విసిరేశారు. అది చూసిన గాంధీజీ సహాయకుడు ప్యారేలాల్ 'రెండో చెప్పు కూడా ఎందుకు పడేశారు? అని ప్రశ్నంచాడు. 'ఒక్క చెప్పుతో ఎవరికి ప్రయోజనం లేదు. రెండూ ఒక్క దగ్గర వుంటే బిచ్చగాడికైనా ఉపయోగపడాతాయని పడవేశానంటూ గాందీజీ వివరించారు.

**తమిళజాతిని చూచి మనం నేర్చుకోవలసిన వాటిలో మొదటిది ప్రపంచంలో ఎక్కడున్నా తమిళ లందరూ తమిళులే అని భావించడం. తమిళలకు మనలాగా ప్రవాసాంధ్రులు, నివాసాంధ్రులు, పరదేశాంధ్రులు లాంటి చెత్త పదాలు లేవు. తమిళులు ఎక్కడున్నా తమిళులే.**

**-- ఆచార్య ఆర్వీయస్.సుందరం**